మంచినీటి కోసం విద్యార్థినీల రాస్తారోకో



నవతెలంగాణ-ఓయూ:

ఉస్మానియా విశ్వవిద్యాలయం లేడీస్ హాస్టల్ పీహెచ్డీ బ్లాక్ లో తాగునీరు, వినియోగించు కోవడనికి నీరు గత నాలుగు రోజుల నుండి లేక పోవడంతో పీహెచ్డీ విద్యార్థులు సోమవారం మధ్యాహ్నం నుండి సాయంత్రం 7 వరకు ఓయూలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి డ్రికింగ్ వాటర్ లేక పోవడంతో వేసవికాలం కావడంతో బయట నుండి నీళ్లు తెచ్చుకొని తాగుతున్నట్లు తెలిపారు. పీహెచ్డీ విద్యార్థులకు ప్రత్యేకంగా మెస్ ఏర్పాటు చేయాలని, పీహెచ్డీ బ్లాక్‌లో వాటర్ సంపు ఏర్పాటు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండలో నీరు లేకుండా ఎలా ఉండాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన లేడీస్ హాస్టల్ డైరెక్టర్ కళ్యాణ లక్ష్మీ, స్టూడెంట్ డీన్ ప్రొ.ప్రొ.రాజేందర్ నాయక్ వచ్చిన విద్యార్థులు వారితో వాగ్వాదం చోటుచేసుకుంది. తమకు వసతులు కల్పించాలని అప్పటి వరకు ఉద్యమిస్తాం అని వారు హెచ్చరించారు.

ఓయూలో పీహెచ్డీ 2017 బ్యాచ్‌కు డిజైన్ సెమినార్ డెడ్‌లైన్ ఎత్తివేయాలి : బహుజన విద్యార్థులు



నవతెలంగాణ-ఓయూ:

ఉస్మానియా యూనివర్సిటీలో 2017 సంవత్సరం పరిశోదన విద్యార్థులకు ఏప్రిల్ 27 వరకు డైజైన్ సెమినార్ ఇవ్వాలని డెడ్ లైన్ పెట్టడాన్ని బహుజన విద్యార్థి సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ విషయమై సోమవారం రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణను కలిసి పరిశోదన విద్యార్థులకు విధించిన డెడ్‌లైన్ ఎత్తివేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రిజిస్ట్రార్ సానుకూలంగా స్పందించారని, ఒకవేల డెడ్‌లైన్ ఎత్తి వేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు బహుజన స్టూడెంట్స్ జాక్ చైర్మన్ వేల్పుల సంజయ్, ఓయూ జాక్ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, బిఎస్ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిగంటి వేణుగోపాల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం బడ్జెట్‌లో బీసీల అభివృద్ధికి రూ. 2లక్షల కోట్లకు పెంచాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య
- జాతీయ బీసీ కమిషన్ చైర్మెన్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-అడిక్‌మెట్

కేంద్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించి ఆర్థిక, విద్య, ఉద్యోగ, శిక్షణ, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ హంసరాజ్ గం గారాంను ఢిల్లీలో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్ర వచ్చి 75 సంవత్సరాలు గడిచినా 56 శాతం జనాభా గల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఈ కులాల అభివృద్ధి జరగడం లేదు అని తెలిపారు. అన్ని సామాజిక వర్గాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 75 కోట్ల మంది బీసీలకు 2 వేల కోట్లు కేటాయించి 56 శాతం జనాభా ను అవమానించారని అన్నారు. కేంద్ర బడ్జెట్ 45 లక్షల 50 వేల కోట్లు ఉంటే 56 శాతం జనాభా గల బీసీలకు కేవలం 2 వేల కోట్లు కేటాయించారు. ఇది ఏ మూలకు సరిపోతుంది అని ప్రశ్నించారు. ఐ.ఐ.టి - ఐ.ఐ.యం - నీట్ లాంటి ముఖ్యమైన కోర్సులు చదివే బీసీ విద్యార్థులకు ఈ కోర్సుల ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నవి. ఒక లక్షా 30 వేల నుండి ఒక లక్షా 70 వేల వరకు ఫీజులు ఉన్నాయి. పైగా బీసీలకు క్రిమిలేయర్ ఆర్థిక పరిమితి విధించారు అత్యంత వెనకబడిన కులాల వారు సీట్లు పొందినప్పటికీ ఫీజు కట్టే స్తోమత లేక చదువును మధ్యలోనే మానుకుంటున్నారన్నారు. పరిశ్రమలు రావడం, యాంత్రీకరణ చెందడం మూలంగా కులవృత్తులు - చేతివృత్తులు దెబ్బతిన్నాయన్నారు. దీనితో ఈ కుల వృత్తుల వారు వృత్తులు కోల్పోయి ఆకలి చావులకు గురవుతున్నారు. వీరికి ఆర్థికంగా చేయూతనిచ్చి ప్రతీ కుటుంబానికి 10 లక్షల నుండి 50 లక్షల వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. రాజీవ్ ఫెలో షిప్ పథకం కింద అర్హులైన స్కాలర్స్ అందరికీ స్టై ఫండు మంజూరు చేయాలని, గురుకుల పాఠశాల, హాస్టల్ భవనాల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పారిశ్రామిక పాలసీలలో, కాంట్రాక్టుల కేటాయింపులో బీసీలకు 50 శాతం కోటా ఇవ్వాలని కోరారు. బీసీల డిమాండ్లు న్యాయమైనవని ఈ డిమాండ్లు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని చైర్మన్ హంసరాజ్ గంగారాం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ చర్చలలో, బీద మస్తాన్‌రావు, కర్రి వేణుమాధవ్, డాక్టర్ పద్మలత, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

'జీవో నెంబర్ 58, 59 స్థలాల క్రమబద్ధీకరణలో

ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం'

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని, ఇండ్లు కట్టుకుని జీవిస్తున్న పేదలకు జీవో నెంబర్ 58, 59 ప్రకారం స్థలాల క్రమబద్దీకరణలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నరసింహ ఆరోపించారు. నిరుపేద స్థలాలను క్రమబద్ధికరిం చేందుకు మురికి వాడలకు వెంటనే వెళ్లి అధికారులు పరిశీలించి అక్కడే ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం హిమాయత్‌నగర్, సత్యనారాయణరెడ్డిభవన్‌లో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సమావేశం సీపీఐ హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కమతం యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఈ.టి.నరసింహ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..హైదరాబాద్ నగరానికి తాగునీటి వనరులైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులు, వాటి పరివాహక ప్రాంతాలను జీఓ.111 రక్షిస్తుందని, ఈ జీఓ రద్దుతో వర్షాలు కురిసే సమయంలో భారీగా నీరు పొంగిపొర్లుతుందని, హైదరాబాద్ నగరానికి భారీ వరదల ముప్పు ఏర్పడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీఓ.111 రద్దును ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రజా సమస్యలు తీర్చడంతో పాటు అభివృద్ధి పనులపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని కేవలం శంకుస్థాపన లకే పరిమితమైందని, ముఖ్యంగా మురికి వాడల ప్రజలు కనీస సౌకర్యాలు లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రాథమిక మౌలిక సదుపాయాలు, మెరుగైన జీవన ప్రమాణలు కల్పించాలని డిమాండ్ చేస్తూ కాలనీలు, బస్తీలు, మురికి వాడల్లో పాదయాత్రలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు నరసింహ పిలుపునిచ్చారు. అనంతరం సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ..గత జీహెచ్ఎంసి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కుతుందని విమర్శించారు. ఓపెన్ నాలాలు, మ్యాన్ హోళ్ళు పౌరుల ప్రాణాలను హరిస్తున్నాయని, ఎటు చూసినా రోడ్లపై డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతున్నాయని, రోడ్లు, తాగునీటి సమస్య, గుడిసెల క్రమబద్ధీకరణ, పట్టాల పంపిణీ సమస్యలపై ఇంధన, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వంటి ప్రజా సమస్యలపై హైదరాబాద్ నగరంలో పూర్తి స్థాయిలో పో రాటలు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.వెంకటేశం, హైదరాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి.చంద్రమోహన్ గౌడ్, పడాల నళిని, షంషుద్దీన్, ఎం.వెంకట్ స్వామి, నెర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, ఎండి.సలీం పాల్గొన్నారు.

బస్తీలో సమస్యలు స్వయంగా పరిశీలించి..పరిష్కరించండి

- ఆత్మీయ సమ్మేళనంలో నాయకులను కోరిన మహిళలు



నవతెలంగాణ-బంజారాహిల్స్

బస్తీలో తమ జీవనాన్ని పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని ఆత్మీయ సమ్మేళనంలో మహిళలు ప్రజాప్రతినిధులను, నాయకులను కోరారు. సోమవారం బంజారాహిల్స్‌లో బంజారాభవన్, జూబ్లీహిల్స్ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. స్థానిక మహి ళలు బస్తీలో సమస్యలపై నాయకులను ప్రశ్నించారు. నాయకులు, ప్రజా ప్రతినిధులు తమ బస్తీకి వచ్చి సమస్యలు స్వయంగా పరి శీలించాలని, ఎవరో చెప్పుడు మాటలు విని పరిష్కారమైందని భావించవద్దని, సమస్యలను ప్రత్యక్షంగా చూసి తమ జీవనగాథను వినాలని ఆత్మీయ సమ్మేళనంలో కోరారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు దాసోజు శ్రవణ్, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్థానిక కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మాజీ కార్పొరేటర్ మా మిడి నరసింహారావు, కాజా సూర్యనారాయణలు పాల్గొని ప్రసంగించారు. ఆత్మీ య సమ్మేళనాలు కుటుంబ వాతావంణాన్ని ఏర్పర్చడానికి ఏర్పాటు చేసేవని వారు అన్నారు. రాబోయే రెండు రోజుల్లో ఫిలింనగర్ 18 బస్తీలను, ఇందిరానగర్, గాయత్రి హిల్స్, అంబేద్కర్‌నగర్ బస్తీలను పర్యటించి సమస్యలను సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సకాలంలో అందక పోతే నేరుగా తమను సంప్రదించాలని ఎ మ్మెల్యే, కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథా లయ చైర్మన్ ప్రసన్న కుమారి, జూబ్లీహిల్స్ డివిజన్ పరిధి లోని నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలు వీధుల్లో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ:

టీఆర్‌టీ క్వార్టర్స్, వీరయ్య వీధిలో సోమవారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చాలా సంవత్సరాలుగా పురాతనమైన ఇంట్లో నుండి చెత్త దుర్వాసన, దోమలతో ఇబ్బందుల పడుతున్నట్లు ఫిర్యాదులో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి ఆ ఇంటి పరిసర ప్రాంతంలో పొడవైన చెట్టు వల్ల కరెంట్ వైర్లకు తగులుతున్నాయని తెలుపగా వెంటనే కొమ్మలను తొలగించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అన్విత్, హార్టికల్చర్ అధికారి సురేష్, బి అర్ ఎస్ నాయకులు బాలాజీ, వేణు, పాల్గొన్నారు.

వేణు అడ్డకట్లకు ఓయూ డాక్టరేట్..



నవతెలంగాణ-ఓయూ :

ఉస్మానియా యూని వర్సి టీ కామర్స్ విభాగంలోని ప్రొ. డాక్టర్ కమతం శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో వేణు అడ్డకట్ల ఫైనాన్షి యల్ పెర్ఫార్మన్స్ అఫ్ హౌసి ంగ్ ఫైనాన్స్ కంపెనీస్ ఇన్ ఇం డియా ఏ స్టడీ అఫ్ హెచ్‌డి ఎఫ్‌సి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో పరిశోధన పత్రాన్ని (పీహెచ్డీ) సమర్పించినందుకు యూనివర్సిటీ కామర్స్ విభాగం వేణు అడ్డకట్లకు డాక్టరేట్‌ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొ.డాక్టర్ కమతం శ్రీనివాస్ రీసెర్చ్ పర్యవేక్షణలో సలహాల మేరకు పరిశోధన సాగించినట్లు తెలిపా రు. తనకు డాక్టరేట్ లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ప్రొ.శ్రీనివాస్, కామర్స్ విభాగం అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. వారిని అధ్యాపకులు, విద్యార్థులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, వేణును అభినందించారు.

రాష్ట్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి నిదర్శనం 111 జీవో రద్దు



- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ

నవతెలంగాణ-అడిక్‌మెట్

రాష్ట్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందని అందుకు నిదర్శనమే ట్రిబుల్ వన్ జీవో రద్దు చేయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్ బిసి భవన్ లో బీసీ నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికార దుర్వినియోగం పరాకాష్టకు చేరిందన్నారు. అందులో భాగమే ట్రిబుల్ వన్ జీవోను రద్దు ప్రభుత్వ భూములు యథేచ్ఛగా దుర్వినియోగం ఓఆర్ఆర్‌లో 40,000 కోట్ల విలువైన టెండర్లను 7380 కోట్లకు అప్పగించడం తదితర నిర్ణ యాలన్నీ తెలిపారు. 400 సంవత్సరాల హైదరాబాద్ పరిరక్షణకు ఉపయోగపడ్డ జూరాల జలాశయ క్యాచ్ మెంట్ శక్తిని హరించి భవిష్యత్తులో గండిపేట మంచినీళ్ల పోగొట్టుకోవడమే కాకుండా వర్షాకాలంలో వరదలతో పట్నం తరచుగా మునిగిపోవడానికి ప్రమాదం ఉందని తెలిపారు. ప్రభుత్వ నేతలు కుటుం బీకులు అక్రమంగా సంపాదించిన వేలాది కోట్ల డబ్బులతో దాదాపు 50 వేల ఎకరాలు పైగా అగ్రిమెంట్ చేసుకుని లక్షలాది కోట్ల సంపాదించే దుష్ట పన్నాగమే ఈ నిర్ణయం అని తెలిపారు. అవసరమైన న్యాయమైన పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిజాయితీ నిరూపించుకోవాలంటే పరీవా హక జిల్లాలైన మేడ్చల్ యాదాద్రి రంగారెడ్డి తదితర జిల్లాలకు ఇంటి టాక్స్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించాలని అప్పుడే ఆ ఫలం దక్కుతుందని ఆయన సూచించారు. ఈ అంశాలపై ట్రిబుల్ వన్‌జీవో పరిరక్షణకై జోన్ 1 నిరాహార దీక్ష చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పి.సుధాకర్ ముదిరాజ్ వేముల రామకృష్ణ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు


'రోడ్డుపైన వాహనాలు పార్క్ చేయడం వల్లే ప్రమాదాలు'



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ డివిజన్ పరిధిలోని రహదారిపై నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అనేక ప్రమాదాలు సంభవించడం సర్వసాధారణమైపోయింది. ఆదివారం రాత్రి ఒకచోట ఏకంగా డీసీపీకి ట్రాఫిక్ చిక్కులు ఎదురయ్యాయి. ఇది వరకే ఆ ఏరియాలో ఒక పబ్బుపై కేసు నమోదు చేసిన సంఘటన మరువకముందే రహదారులపై ఎక్కడబడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడంతో అవి నిత్యం రద్దీ గా ఉన్న ప్రధాన రహదారులు కావడంతో ప్రమాదాలు చోటుచేసు కుని ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. వాహనదారులు కానీ పోలీసులు కానీ అప్రమత్తత వహిం చకపోవడం నిర్లక్ష్యమేనని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ ఎల్వీ ప్రసాద్ మార్గం నుండి పంజాగుట్ట వరకు డేంజర్ జోనే వాహనాల రద్దీ ఎక్కువ. అదే సమయంలో ఓపెం ప్లేస్ ఉండడంతో అక్కడక్కడ రోడ్డు పక్కన చిరువ్యాపారస్తులు దుకాణాలు ఏ ర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తు న్నారు. ప్రధాన రహ దారిపై రెయిన్‌బో ఆస్పత్రి వంశీరాం నిర్మాణ సంస్థలు రోడ్డుకు రెండు వైపులా ఉండడంతో ఇక్కడ ప్రైవేట్ వాహ నాల పార్కింగ్ రాత్రిపూట పనులు జరిగే వాహనాల పార్కి ంగ్ ఉదయం వరకు అలాగే ఉంటుంది. హైటెక్ సిటీకి వెళ్లే ప్రైవేట్ క్యాబ్ డ్రైవర్లు నిద్రలేక లేదా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ అప్పుడప్పుడు ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. సోమవారం ఉదయం 5:40 గంట లకు బంజా రాహిల్స్ రోడ్‌నంబర్ 2లో రెయిన్‌బో దవాఖాన వద్ద ఆగి ఉన్న డీసీఎం వాహనాన్ని కారు ఢీకొట్టిన సంఘ టన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలా నికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు డ్రైవర్ నిద్రమత్తే కారణమని పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవార్డు అందుకున్న అలిశెట్టి



నవతెలంగాణ-బంజారాహిల్స్

కరోనా విలయతాండవం చేస్తున్నవేళ ఆకలితో అలమటిస్తున్న వారి కోసం వేదం ఫౌండేషన్ స్థాపించి సేవా కార్యక్రమాలు నిర్వహించిన అలిశెట్టి అరవింద్ ప్రతిష్టాత్మక ఎన్టీఆర్ లెజెండరీ నేషనల్ అవా ర్డును అం దుకున్నారు. ప్రపంచాన్ని పట్టి పీడించిన కరోనా సమయంలో ఉస్మానియా, గాంధీ నిమ్స్, ఎంఎన్జే క్యాన్సర్ ఆస్పత్రి, నీలోఫర్ ఆస్పత్రితో పాటు వివిధ ప్రాంతాలలో వేలాది మంది ఆకలి తీర్చడంతో అవార్డుకు ఎంపిక చేశారు. ఫిలిం అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, తెలుగు సినిమా వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ప్రసాద్ ల్యాబ్స్‌లో అవార్డుల ప్రదాన ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ నటుడు నిర్మాత మురళీమోహన్ అవార్డును అందజేశారు. సామాజిక సేవా విభాగంలో అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అరవింద్ అన్నారు.

గజ వాహనంపై శ్రీవారి ఊరేగింపు'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

హిమాయత్‌నగర్ లోని టిటిడి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం గజ వాహనం, శాంతి కల్యాణం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. సాయంత్రం గరుడ వాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని హిమాయత్‌నగర్ పురవీధుల్లో వేలాది మంది భక్తుల నడుమ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు బ్రహ్మోత్సవాల లోకల్ అడ్వైజరీ కమిటీ హైదరాబాద్ అధ్యక్షులు జి.వి భాస్కర్ రావు, ఉపాధ్యక్షులు వై.రవిప్రసాద్, కొమ్మిర వెంకట్ రెడ్డి, టిటిడి ఏఈఓ రమేష్ బాబు, కమిటీ సభ్యులు బి.వెంకటరమణ రెడ్డి తెలిపారు. ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహించే ఈ వార్షిక బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని, విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మి రామన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్ పాల్గొని, ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు అల్పాహారం, తాగునీరు వంటి వసతులు కల్పించారు.

మహిళా రెజ్లర్లపై దాడి అమానుషం



- పీఓడబ్ల్యు, పీడీఎస్‌యు, ఐఎఫ్‌టీయు నాయకులు
- కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-అడిక్‌మెట్

న్యాయ పోరాటం చేస్తున్న మహిళా రెజ్లర్లపై దాడి చేసి, అక్రమ కేసులు బనాయించి, అరెస్టు చేయడాన్ని అమా నుషం అని పీఓడబ్ల్యు, పీడీఎస్ యు, ఐఎఫ్‌టియు నాయ కులు అన్నారు. ఈ మేరకు సోమవారం విద్యానగర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జాతీయ కన్వీనర్ వి సంధ్యక్క మాట్లాడుతూ 28 మే, 2023న న్యూ ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనం సమీపాన రెజ్లర్ల నిరసన ప్రదర్శన జరుగుగుతున్న సందర్భంగా పోలీసులు రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ తదితరులపై దారుణంగా దాడిచేసి, అక్రమ నిర్బంధానికి గురిచేసి, కేసులు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జాతీయ రాజధాని నుండి పెద్ద ఎత్తున పోలీసు సిబ్బంది ఒలంపిక్-పథకాలు గెలు చుకున్న రెజ్లర్‌లను ఈడ్చుకెళ్లి నిర్బంధించినట్లు చూపుతున్న భయంకరమైన దృశ్యాలు దేశ ప్రజానీకానికి, మహిళా లోకానికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలలో ఆత్మ విశ్వాసాన్ని, క్రీడా స్ఫూర్తిని పూర్తిగా దెబ్బతీస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. లైంగిక వేధింపులకు గురైన మహిళా మల్లయోధులు, మరికొందరు క్రీడాకారులు నిరసన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయమని అడిగిన పాపానికి ఒలి ంపిక్ ఛాంపియన్స్ సాక్షి మాలిక్, వినేష్ ఫోగట్ తదితరు లును పార్లమెంటు భవనానికి కూతవేటు దూరంలో అరెస్టు చేశారు. పోలీసుల చేత దాడులకు, అరెస్టులకు గురయ్యారు అని తెలిపారు. బ్రిజ్ భూషణ్ చరణ్ సింగ్ ని అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని, రాజకీయ ప్రాతినిధ్యంతో సహా అన్ని పదవుల నుండి అతనిని తొలగించాలని డిమాండ్ చేశారు. మహిళా రెజ్లర్లపై జరిగిన లైంగిక వేధింపులపై సుప్రీం కోర్టు జడ్జ్ చే సమగ్ర న్యాయ విచారణ జరిపిం చా లి. మేరీ కోమ్ నివేదికను వెల్లడించి తగిన చర్యలు చేప ట్టా లి. పోరాడుతున్న మహిళా మల్ల యోధులకు రక్షణ కల్పిం చాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జి.అనురాధ, పిఓడబ్ల్యు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సరళ, బండారు విజయ, పిడిఎస్యు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి పోడపంగి నాగరాజు, జిల్లా నాయకురాలు ధరణి, సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్, ఝాన్సీ, సర్వేశ్, అశోక్, రేణుక పాల్గొన్నారు.

మహిళలపై కేంద్ర ప్రభుత్వం వివక్ష

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ



అంబర్‌పేట : తమకు న్యాయం చేయాలనీ ఢిల్లీలో శాంతి యుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న మహిళా రెజ్ల ర్లపై క్రూరమైన బలప్రయోగం చేసి నిర్బంధించడం తీవ్రమైన మానవ హ క్కుల ఉల్లంఘన అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రె స్ కమిటీ ప్రధాన కార్యదర్శి కోట నీలిమ ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదరాబాద్ తన కార్యాలయం నుండి సోమవారం ఒక ప్రక టనలో ప్రధాని మోడీ పాలనలో భారతదేశం నేడు మహి ళలకు అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా మారిందని రక్షించవలసిన పోలీసులే రాక్షసులుగా వ్యవహరిస్తున్నారని కోట నీలిమ మండిపడ్డారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ చర్యలు తీసుకోవాలని శాంతియుత ప్రదర్శనకా రులను అణిచి వేసేందుకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోఉన్న ఢిల్లీ పోలీ సులు క్రూరంగా ప్రవర్తించి వారిని పట్టుకొని దుర్భాషలా డుతూ నిర్బంధించడం, హృదయ విదారకమైన దృశ్యలు చూసి మోడీ నియంతృత్వ పాలనా, అప్రజాస్వామిక సం స్కృతి అసలు రూపం బయటపడిందని ఆమె తెలిపారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద 36 రోజుల పాటు కొనసాగిన మహిళా రెజ్లర్ల నిరసనను మే 28న దారుణంగా అడ్డుకొని అణిచివేయడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మహిళలను అగౌరవపరిచే విధా నాలు అవలంబించడం కొనసాగిస్తే వచ్చే ఎన్నికల్లో మహి ళలంతా ఏకమై ఓడించి తీరుతారని కోట నీలిమ హెచ్చరించారు.

'ప్రజల వద్దకే కార్పొరేటర్'కు విశేష స్పందన



- కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

నవతెలంగాణ-అడిక్‌మెట్

ప్రజల వద్దకే కార్పొరేటర్ కార్య క్రమానికి విశేష స్పందన లభిస్తుంది అని కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ తెలిపారు. సోమవారం ప్రజల వద్దకే కార్పొరేటర్ కార్యక్ర మంలో భాగంగా గాంధీనగర్‌లోని అరుంధతి నగర్,సబర్మతి నగర్, అన్నా నగర్ బస్తీల్లో కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలోని ప్రజలతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ కలుషిత మంచినీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. సమస్య ఉన్న చోట త్వరలో పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. డివిజన్‌లో ఎక్కడ సమస్యలు వున్న వెంటనే తమ కార్యాలయం నెంబర్ 7799819991ను సంప్రదించాలని, ప్రజల వద్దకే కార్పొరేటర్" కార్యక్రమంలో నేరుగా తనను కలిసి సమస్యలను వివరిం చవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర యువ నాయకు లు. వినయ్‌కుమార్, బీజేపీ నేతలు, మహమూద్, ఎం.ఉమేష్, నవీన్ కుమార్, సురేష్, రహమాత్ ఆలీ, కుమార్, డేవిడ్, ప్రశాంత్, బస్తీల నాయకులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసు కోవాలని ఇసామియ బజార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్నేహిక అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలో ఆమె మా ట్లాడుతూ.. ప్రజలు ఎండకు బయటకు రావద్దని సూచించారు. డతమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజల ఇంటి వద్దకు తమ ఆశావర్కర్లు విటమిన్-ఎ,జింక్, ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఇంటింటికీ వెళ్లి అందిస్తున్నారన్నారు. ప్రజలు, చిన్నపిల్లలు ఎండకు వెళ్లకూడదని సూచించారు. రోజుకు కనీసం నాలుగు లీటర్ల మంచినీరు తప్పక తీసుకోవాలి అని తెలిపారు. ఎండ వల్ల ప్రజలు డీ-హైడ్రే షన్‌కు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఇంటింటికి వెళ్లి విటమిన్- ఏ మాత్రలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ఫ్లోరా. పి హెచ్ ఎన్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

సస్పెన్షన్‌కు కారణాలు తెలపండి

- కరాటే కళ్యాణి..



నవతెలంగాణ-బంజారాహిల్స్

తాను ఎవరిని విమర్శించలేదని ఆయన తనకు సస్పెన్షన్ నోటీసు అలాగే మా అసోసియేషన్ నుండి సస్పెండ్ చేసే విధానం ఎందుకు జరిగిందో తెలియడం లేదని ప్రముఖ నాటి కరాటే కళ్యాణి ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఆమె సస్పెన్షన్ సరైన విధానం కాదని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ఆదిపట్ల శ్రీ కళాపీఠం వారి ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన సమావేశంలో రామచందర్ యాదవ హక్కుల పోరాట సమితి, భారత యాదవ హక్కుల పోరాట సమితి, హిందూ సంఘాలు, పెద్ద ఎత్తున మద్దతు తెలియజేస్తూ సినీ ప్రపంచంలో రాజకీయాలు చదవని ఎవరి అండతో ఈ సస్పెన్షన్ ప్రారంభించారో మా అసోసియేషన్ సభ్యులు మంచు విష్ణు తెలియజేయాలన్నారు. ఈ సస్పెన్షన్ వెనక్కు తీసుకుని ఆమెకు న్యాయం చేయాలని లేని పక్షంలో పోరాటాలు ఉధృతం చేస్తామని యాదవ సంఘాలు వివిధ హిందూ సంఘాలు మా అసోసియేషన్ అధ్యక్షుడికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ జేఏసీ, యాదవ హక్కుల పోరాట సమితి, భారత యాదవ హక్కుల పోరాట సమితి, హిందూ సంఘాలు ఇతర మద్దతు దారులు పాల్గొన్నారు.

బస్తీలో విద్యుత్ అంతరాయాన్ని అరికట్టాలి



- సీఐటీయు నాయకులు మల్లేష్

నవతెలంగాణ-మెహిదీపట్నం

గుడిమల్కాపూర్ బుడగ జంగం బస్తీలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బస్తీ ప్రజలు బుడగ జంగం బస్తీ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు నాంపల్లి జోన్ కన్వీనర్ సి మల్లేష్ మాట్లాడుతూ గత 60 సంవత్సరా లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న బస్తీ వాసుల కోసం విద్యుత్ అధికా రులు ఏర్పాటు చేసిన ట్రాన్సిఫార్మర్ దగ్గర నీరు నిల్వ ఉంటుందనే కారణంతో విద్యుత్ సరఫరాను నిలిపివేయడం సరైనది కాదని అన్నారు. నిన్నటి నుండి విద్యుత్తు ఉన్నత అధి కారులతో మాట్లాడడానికి ప్రయత్నించిన అధికారులు స్పందించకపో వడంతో బస్తీ వాసులు 24 గంటల పాటు చీకట్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. ట్రాన్సాఫార్మర్ దగ్గర బస్తీలో నుండి డ్రైనేజీ వాటర్ వచ్చి అక్కడ నిల్వ ఉండడం తో షాట్ సర్క్యూట్ జరుగుతుందని జిహెచ్ఎంసి అధికారులు బస్తీలో డ్రైనేజీల్ పైప్ లైన్లను ఏర్పాటు చేసి బస్తీలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఆయన డిమాండ్ చేశారు. బుడగ జంగం బస్తీలో ఉన్నటువంటి కుటుంబాలలో ఎక్కువ మంది స్వచ్ఛ ఆటో కార్మికులుగా పనిచేస్తున్నారని హైదరాబాద్ నగరాన్ని చెత్త కుప్పలు లేకుండా చేసేటువంటి వృత్తిలో ఉన్న ఈ కార్మికులకు ప్రభుత్వం సక్రమంగా విద్యుత్ సరఫరా చేయాల్సినటువంటి బాధ్యత ప్రభుత్వాధికారుల పైన ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే డ్రైనేజీ పైప్ లైన్ ను అట్లాగే ట్రాన్స్ఫార్మర్ దగ్గర రక్షణ వలయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను డిమాండ్ చేశారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-కూకట్ పల్లి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం చెరువులో లభ్యమైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది, సెక్టార్ ఎస్సై కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం ఆరు గంటల ప్రాంతంలో ,ఎల్లమ్మబండ పరిధిలోని జయనగర్ ఎల్లమ్మ చెరువులో ,సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు గల వ్యక్తి మృతదేహం ఉందనే సమాచారంతో పోలీసులు అక్కడకు చేరుకున్నారు. మృతదేహం ఒంటి మీద బ్లూ కలర్ షర్ట్ ,బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్, వైట్ కలర్ హాఫ్ బనియన్,ధరించి ఉన్నాడు. అలాగే కుడి చేతి పైన తెలుగులో బాబా శాదుల్లా అనే టాటు ఉంది.



నవతెలంగాణ 2
కుత్బుల్లాపూర్
మంగళవారం 30 మే 2023

కుత్బుల్లాపూర్ డివిజన్‌లో ఎమ్మెల్యే పాదయాత్ర

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని, 131 డివిజన్ పరిధిలో "ప్రగతి యాత్ర" లో భాగంగా 71వ రోజు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లలో మాజీ కార్పొరేటర్ కేఎం గౌరీష్ తో కలిసి పాదయాత్ర చేస్తూ పూర్తి చేసిన అభివృద్ధి పనులు పరిశీలించారు. ఈ మేరకు రోడ్డు ప్యాచ్‌వర్క్‌ల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న అధికారులకు అందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాపయ్య యాదవ్ నగర్ లో 100% అన్ని పనులు పూర్తయిన నేపథ్యంలో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి ,సీనియర్ నాయకులు కిషోర్ చారి, నార్లకంటి బాలయ్య , యాదవ్ రెడ్డి , రమణ రావు, పాపిరెడ్డి ,వీరేందర్ రెడ్డి , రాజన్న , అయుబ్, పాల్గొన్నారు.



పుట్టగొడుగుల్లా వెలిసిన ప్రయివేటు వసతి గృహాలు

- దుండిగల్ మున్సిపల్ పరిధిలో సుమారు 100 వరకు ప్రయివేటు హాస్టళ్లు
- లైసెన్స్ తీసుకున్న దాఖలాలు లేని వైనం అధికారుల, సిబ్బంది అలసత్యంపై ప్రజలు ఆగ్రహం
- సంవత్సరాలుగా మున్సిపల్ ఆదాయానికి కోట్ల రూపాయల్లో గండి



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలో ఔటర్ రింగ్ రోడ్డు వల్ల ఉమ్మడి కుత్బుల్లాపూర్ గ్రామపంచాయతీల స్థలాలకు ధరలకు రెక్కలు వచ్చిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా గండి మైసమ్మ ప్రాంతం ప్రధాన కేంద్రంగా మారడం, చుట్టుపక్క ఇండస్ట్రియల్ తోపాటు ఈ ప్రాంతాలకు ఉపాధి కోసం వచ్చే ప్రజలకు, చుట్టుప్రక్కల అనేక కళాశాలలకు ఈ ప్రాంతం ప్రధాన బిందువుగా ఏర్పాటయింది. ఈ క్రమంలో దుండిగల్ మున్సిపాల్టీ పరిధిలో వందల సంఖ్యలో విద్యార్థుల కోసం వసతి గృహాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అయితే ఈ హాస్టళ్లు అనుమతులు లేకుండానే నడుస్తున్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.

కొంత బహదూర్ పల్లి కాగా, డి పోచంపల్లి, ప్రాంతాల్లో వీధికొక 2 ,,3 హాస్టల్ కనిపిస్తుంటాయి. ఏ ఒక్క హాస్టల్ కు పుర పాలక సంఘం నుంచి వ్యాపార లైసెన్సులు లేవని ఆరోపణలు ఉన్నాయి. వసతి గహాల ఏర్పాటుకు తప్పనిసరిగా మునిసిపల్ వ్యాపార అనుమతులు, సంబంధిత పోలీస్ స్టేషన్ అనుమతులు, ఫైర్ సేఫ్టీ, మున్సిపల్ హెల్త్ ఇన్‌స్పెక్టర్ అనుమతులు, ఆ భవనానికి సంబంధించి బిల్డింగ్ నిర్మాణ అనుమతులు ఉండాలి. వేరొకరు నిర్వహిస్తున్నట్లయితే రెంటల్ అగ్రిమెంట్‌ల అన్ని నిబంధనలలతో నిర్వహించాలి. ఇక్కడ మాత్రం అందుకు భిన్నంగా ఉందని తెలుస్తోంది. ఏండ్ల తరబడి ప్రతివసతి గహాలకు లైసెన్సులు, రెన్యువల్లు చేయలేక పోవడంతో ఒక్కో బిల్డింగు గహానికి సుమారు 70 వేల అపరాధ రుసుముతో చెల్లించవలసి ఉంటుంది. ఇలాంటి వసతి గహాలు 100 వరకు దుండిగల్ మున్సిపల్ పరిధిలో ఉండడంతో మున్సిపల్ ఆధాయానికి గండి పడుతోందని విమర్శలు వస్తున్నాయి. వారి వద్ద నుంచి లైసెన్స్ రుసుము వసూలు చేయలేని మున్సిపల్ అధికారుల, సిబ్బంది స్వప్రయోజనాలు అలసత్యంతో కోట్ల రూపాయల ఆదాయం గండి పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఇప్పుడిప్పుడే చర్యలు చేపట్టి హాస్టల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేస్తున్నామని మున్సిపల్ సిబ్బంది తెలియజేస్తున్నారు.

వసతి గహాల యాజమాన్యాలు మాత్రం ఒక భవనంలో ఐదు ఫ్లోర్లు అద్దెలకిస్తూ, దాదాపు రూ. 5,000 వరకు ఒక్కొక్కరి వద్ద వసూలు చేస్తూ ఆ భవనంలో అరకొర వసతులతో ఎటువంటి నిబంధనలు పాటించకుండా, మున్సిపల్ లైసెన్స్ అనుమతులు తీసుకోకపోవడంతో వారి వ్యాపారాలు మూడు పూలు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయి. ప్రజల సౌలభ్యం కోసం మున్సిపాల్టీలు కొత్తగా ఏర్పాటు చేసినా విధులు నిర్వహించే అధికారులు అన్ని విభాగాల్లో లేకపోవడంతో ఏమి చేయలేకపోతున్నామని కొందరు చెబుతూ దాటవేసే ధోరణితో పై అధికారులు వ్యవహరిస్తున్నారు. దుండిగల్ మున్సిపాల్టీ కార్యాలయంలో విధులు నిర్వహించే ఫుడ్ ఇన్స్పెక్టర్ లేకపోవడం, అలాగే ఇతర విభాగాల్లో టౌన్ ప్లానింగ్ బిల్ కలెక్టర్లు అకౌంట్స్ ఇలా అధికారుల సీట్ల ఖాళీ ఏర్పడడంతో సిబ్బంది చర్యలు చేపట్టకపో వడంతో మున్సిపాలిటీ పరిధిలో అనేకచోట్ల నిబంధనలు పాటించని వసతి గృహాలు ఏర్పడుతున్నాయని విమర్శలు అనేకం వస్తున్నాయి.

వసతి గహాలు ప్రభుత్వ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు. విద్యార్థుల తీరుతెన్నుపై కూడా తల్లిదండ్రుల బాధ్యత సైతం తీసుకోవాలని. ఇటీవల కొన్ని కొన్ని హాస్టల్లో జరుగుతున్న సంఘటనల పట్ల జాగ్రత్తగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

పేద ప్రజలకు అండగా ఎర్రజెండా



- జూన్ 4న కొత్తగూడెంలో లక్షమంది కార్యకర్తలతో ఎర్ర కవాతు
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ .ఉమా మహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

పేద ప్రజలకు అండగా ఎర్రజెండా భరోసా ఇస్తుందని సీపీఐ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కార్యదర్శి ఈ .మహేష్ అన్నారు. జూన్ 4న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే "ప్రజగర్జన"కు లక్షమంది సీపీఐ కార్యకర్తలతో ఎర్ర కవాత్తు నిర్వహిస్తున్నామని, సీపీఐ కుత్బుల్లాపూర్ మండలంలో ఉన్న కార్యకర్తలు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జగద్గిరిగుట్ట చివరి బస్టాప్ వద్ద "చలో కొత్తగూడెం" పోస్టర్ ను ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మరోసారి తమను గెలిపించండి అని చెపుతూ ప్రజలను మోసం చేయడానికి అనేక పేర్లతో సభలను నిర్వహిస్తూ అబద్ధపు ప్రచారాలను చేస్తున్నాయని ప్రజలను అప్రమత్తం చెయ్యడానికి చైతన్యవంతం చేసి ఈ సారి కమ్యూనిస్టులు కూడా అత్యధిక స్థానాల్లో పోటీచెయ్యడానికి సన్నద్ధం చెయ్యడానికి ప్రజలకు విశ్వాసం కల్పించడానికి ఈ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు అందుకు సీపీఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు . బీజేపీ ప్రభుత్వం, మోడీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఎన్ని అమలు చేశారో చెప్పకుండా ఇతర పార్టీల గురించి, మతాల గురించి, శత్రు దేశాల గురించి, దేవుడు పేరుతో ప్రచారం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు కావాల్సింది విద్య,వైద్యం, ఉద్యోగం,ఉద్యోగ భద్రత అని వీటి గురించి మాట్లాడని పార్టీలను రాబోవు ఎన్నికల్లో చిత్తుగా ఓడగొట్టడానికి సీపీఐ గా పని చెయ్యాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యవర్గ కార్యదర్శి ఎస్. స్వామి, హరినాథ్ రావు,ప్రజానాట్యమండలి కార్యదర్శి ప్రవీన్,మండల కోశాధికారి సదానంద్, మున్సిపల్ అధ్యక్షులు రాములు,సీపీఐ నాయకులు సహదేవ్ రెడ్డి, వంగాల శ్రీనివాస్, జార్జ్, ఖాయమ్, పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజల విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. షాపూర్ నగర్ లోని శుభం కన్వెన్షన్ లో ప్రజా ప్రతినిధులు, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై సోమవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. 20 రోజుల పాటు ఒక్కో రోజు ఒక్కో ప్రభుత్వ విభాగానికి సంబంధించిన ప్రత్యేక అంశాలున్న నేపథ్యంలో ఏ రోజుకు ఏ కార్యక్రమం చేపట్టాలో ఈ సన్నాహాగా సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు జూన్ 2వ తేదీ నుంచి 22వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గత పాలకుల హయాంలో పరిస్థితి తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతర పరిస్థితిని కనులకు కట్టే విధంగా ప్రజలకు వివరించడానికి ఆయా ప్రభుత్వ విభాగాలు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందుకు సిద్ధంగా ఉండి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకో వాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ మమత, నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ఏసీపీలో గంగారం, డిప్యూటీ కమిషనర్లు మంగతాయారు, మున్సిపాలిటీల కమిషనర్లు సత్యనారాయణ, రామకృష్ణారావు, శ్రీహరి ఎమ్మార్వోలు సంజీవరావు, ఎంఈఓ ఆంజనేయులు మరియు హెచ్ఎండబ్ల్యూటిఎస్ ఐబిసి, ఇరిగేషన్ యుసిడి , సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

ఎస్టీపీ పనులు 80శాతం పూర్తి

- ఫతే నగర్ ఎస్టీపీని సందర్శించిన ఎండీ దానకిశోర్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలి ఎస్టీపీల ప్రాజెక్టు ప్యాకేజీ-3లో భాగంగా నిర్మిస్తున్న ఫతేనగర్ మురుగు నీటి శుద్ధి కేంద్రాన్ని ఎండీ దాన కిశోర్ సోమ వారం సందర్శిం చారు. ఐఎన్టీ, ఇన్‌లెట్ తదితర పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్టీపీ పనులు 80 శాతం పూర్తయ్యాయని, ఇప్పటికే ఎస్బీఆర్, సీసీటీ, సివిల్ పనులు పూర్తి చేసుకుని, యంత్రాలను బిగింపు పనులు మొదలయ్యాయన్నారు. ఐఎన్‌డీ, బ్లోయర్ రూమ్, పీటీయూ తదితర నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయని వివరించారు. ఎస్టీపీ ప్రాంగణంలో ఆహ్లాదకర వాతావరణం, పచ్చదనం కోసం గార్డెనింగ్, అవసరమైన మొక్కలు నాటాలని పేర్కొన్నారు. నిర్దిత సమయంలో పనులు 100 శాతం పూర్తి చేసి ఆగస్టులో అందుబాటులోకి తీసుకు వస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీ సీజీఎం, అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.



హత్యాయత్నానికి పాల్పడుతున్న పలువురికి రిమాండ్

- కంట్రీమ్ మేడ్ పిస్తోల్, 5 రౌండ్ల బుల్లెట్లు, కత్తులు స్వాధీనం
- సమావేశంలో బాలానగర్ ఏసీపీ గంగారాం వెల్లడి



నవతెలంగాణ-బాలానగర్

పాత కక్షలను మనసులో పెట్టుకుని తన అన్నను చంపిన వ్యక్తులను చంపేందుకు ప్రయత్నిస్తున్న రెండు గ్యాంగులను బాలానగర్ ఎస్ఓటీ, జగద్గిరిగుట్ట పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో అదుపులోనికి తీసుకుని సోమవారం రిమాండ్‌కు తరలించారు. బాలానగర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ గంగారాం వివరాలను వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రాజేష్ సమాచారం మేరకు నిందితుల వద్ద నుండి కంట్రీ మేడ్ పిస్టల్ తోపాటు,5 రౌండ్ల బుల్లెట్స్, బొమ్మ తుపాకీ, కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు బాలానగర్ ఏసీపీ గంగారం వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2021 లో నవాజ్ అనే వ్యక్తిని హత్య చేసిన లెనిన్ నగర్ జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన షేక్ ఇమ్రాన్, మహమ్మద్ ఖలీద్ పటేల్, తెల్ల శ్రీకాంత్, గిరినగర్ ప్రాంతానికి చెందిన రోహిత్ సింగ్ ల పై మృతుడి తమ్ముడు ఆయాజ్ కక్ష పెంచుకుని హత్య చేసేందుకు ప్రయత్నించడంతో పాటు గ్యాంగ్‌లుగా విడిపో యి దాడులకు పాల్పడేందుకు యత్నిస్తున్నారన్న పక్క సమాచారంతో తనిఖీలు చేపట్టి 2 గ్యాంగ్ లను అతి చాక చక్యంగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో మృతుడు నవాజ్ తమ్ముడు ఆయాజ్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు ఏసీపీ తెలియజేశారు. గతంలో జగద్గిరిగుట్ట, బాలానగర్ పోలీస్ స్టేషన్లలో నిందితుల పై పలు కేసులు ఉన్న నేపథ్యంలో వారి పై పీడీ యాక్ట్ నమోదుకు సిఫార్స్ చేస్తామని ఏసీపీ గంగారాం తెలిపారు.

కూకట్‌పల్లి అసెంబ్లీ ఏ బ్లాక్ ఎస్సీ కన్వీనర్‌గా చింతల ప్రకాష్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కాంగ్రెస్ కూకట్‌పల్లి అసెంబ్లీ ఏ బ్లాక్ ఎస్సీ విభాగం కన్వీనర్ గా బాలానగర్ ప్రాంతానికి చెందిన చింతల ప్రకాష్ నియమితులయ్యారు. ఈమేరకు సోమ వారం మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు పత్తి కుమార్ ఆధ్వర్యంలో చైర్మెన్ బంధిగ బాల నరసింహ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా చింతల ప్రకాష్ మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వం ఎంతో నాపై నమ్మకంతో పార్టీ సేవలను ఉపయోగించడానికి బరువు బాధ్యతలు నా భుజస్కంధాలపై ఉంచినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు క్రమశిక్షణతో అధికార పార్టీ వ్యతిరేక విధానాలపై పోరాడుతూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ప్రజాభిప్రాయం మేరకు స్థానిక సమస్యలపై పోరాడు తానని ప్రకాష్ హామీ ఇచ్చారు. పదవి విషయంలో కృషి చేసిన వారికి పేరుపేరునా ప్రతిఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మెన్ మధుమోహన్, కన్వీనర్ ముకేందర్, చంద్ర కాంత్, దివాకర్, భారతీ వర్ధన్, వరుణ్ తేజ్(ట్రైనీ) పాల్గొన్నారు.



ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - కూకట్ పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వరనగర్‌లో ఉన్నటువంటి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం సోమవారం ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ నూతన చైర్మెన్‌గా కెపి రాములు సాగర్, అధ్యక్షులుగా జలగం చలపతిరావు, గౌరవ అధ్యక్షులుగా ఏ వెంకట స్వామి సాగర్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ హనుమంతరావు, కోశాధికారిగా కల్లేపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా జీఎస్ రెడ్డి, ప్రచార కార్యదర్శులుగా ఆర్యే దయాసాగర్, ధర్మసాగర్, కార్యదర్శిగా పి ఎల్లారెడ్డి జి వెంకటేష్ సిహెచ్ శ్రీనివాస్ సాగర్, ఏ శ్రీనివాస్ సాగర్ కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఎమ్మెస్ భీమయ్య, సురేష్ కుమార్ గౌరవ సలహాదారులుగా జి భీమయ్య సాగర్, కార్యవర్గ సభ్యులుగా ఆర్ స్వరూప, ఏపీ సంజీవ్ సాగర్ రామచందర్, జి శ్రీనివాస్ సాగర్, తదితరులు ప్రమాణస్వీకారం చేశారు.

కుత్బుల్లాపూర్‌లో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మహాధర్నా



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రేషన్ కార్డ్, పింఛన్ల కొరకు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీహెచ్ఎంసి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, రేషన్ కార్డులు లేని పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఇవ్వాలని , వృద్ధులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పింఛన్లు వెంటనే అర్హులైన అందరికీ ఇప్పించాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు కొల్లి మాధవి , మూగ జయశ్రీ, బీజేపీ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు ఆలే భాస్కర్ , బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు హరీష్ రెడ్డి, మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి ,బీజేపీ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్, బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు కట్ట కుమార్, కార్య కర్తలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో 16 వేల కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశాం



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ - కూకట్ పల్లి

దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుంటున్నారు అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.సోమవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే తన క్యాంప్ కార్యాలయంలో 53 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను అందించడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని, నేడు దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శ రాష్ట్రంగా తీసుకుంటున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలే దేశంలో పేర్లు మార్చి పెడుతున్నారని అన్నారు. నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే మహా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఇప్పటివరకు కూకట్ పల్లి నియోజకవర్గంలో దాదాపు 16,000 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు అందించామని తెలిపారు.

ఘనంగా విజితరెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట:

బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు అంబర్ పేట 6నెం.పార్టీ ఆఫీస్‌లో సీనియర్ నాయకురాలు దేవిరెడ్డి విజితరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబర్‌పేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులి జగన్ , సీనియర్ యువ నాయకులు నగేష్ గౌడ్, జీవన్ గౌడ్, జనార్ధన్, రాహుల్, బాబా గౌస్ పాషా, దిలీప్ కుమార్, చం దర్ చారీ,దయానంద్, ప్రకాష్‌రెడ్డి, ఖైయుం, ఖలేదు, వెంకటమ్మ సూర్యలక్ష్మి, లక్ష్మి, అండాలు పాల్గొన్నారు.

జోగి కులస్తుల సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర జోగి కుల సంఘం డిమాండ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రంలో జోగి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ రాష్ట్ర జోగి కుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు హైదరాబాద్ మీర్‌పేట్‌లోని కనకదుర్గ కన్వెన్షన్ హాల్‌లో ఆ సంఘం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎమ్మెస్ నరహరి, జనరల్ సెక్రటరీ జోగి వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్, చౌదరి నరసింహ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రవణ్ కుమార్, శ్రీకాంత్, జాయింట్ సెక్రటరీలు జె.శ్రీనివాస్, చింతకింది నారాయణ, బాలకృష్ణ, రాజు, ఫైనాన్స్ సెక్రటరీ శ్రీహరి ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ జోగి కులస్తులు వంశపార్యపరంగా వన మూలికలను గుర్తిస్తూ సమాజానికి ఎంతో మేలు చేస్తున్నారని చెప్పారు. జోగి కులస్తుల వృత్తి దెబ్బతినకుండా, వనమూలికలు అంతరించిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించి వనమూలికల చెట్లను పెంచాలని డిమాండ్ చేశారు. త్వరలోనే స్టేట్ ఎగ్జిక్యూటివ్ బాడీతో పాటు జిల్లా మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఎన్నికల అధికారులుగా పి.శ్రీనివాస్, కె.మల్లప్ప, మల్లికార్జున్, శ్యాంసుందర్, జి.శ్రీనివాస్ వ్యవహరించారు. అనంతరం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం, చర్చలు, పలు తీర్మానాలు చేసి ఆమోదించుకున్నారు.



క్రీడా ప్రాంగణంలో వైద్య శిబిరం

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ క్రీడ సంబరాలు సీఎం కప్- 2023 క్రీడలను ఎల్బీ స్టేడియంలోని బాక్సింగ్ క్రీడ ప్రాంగణంలో హైదరాబాద్ జిల్లా డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు కింగ్ కోఠి క్లస్టర్ వైద్య అధికారులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో ఆర్‌బిఎస్ కే డాక్టర్ వసంత క్రీడాకారులు అస్వస్థకు లోనైతే వెంటనే వైద్యం చేసి మం దులు అందిస్తున్నారు. క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టు జ్యోతి. కమల తదితరులు పాల్గొన్నారు.



'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

- జేటీసీ పాండు రంగ నాయక్

నవతెలంగాణ-సిటీబ్యూరో


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హైదరాబాద్ జాయింట్ ట్రాన్స్‌పోర్టు కమిషనర్(జేటీసీ) జె.పాండురంగ నాయక్ పిలుపునిచ్చారు. ఖైరతాబాద్ ఆర్టీఏకు వచ్చే వినియోగదారులతో పాటు చుట్టు పక్కల ఉన్న ప్రజలు కంటి పరీక్షలు చేయించుకొని, ఉచితంగా మందులు పొందాలని సూచించారు. సోమవారం ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని ఏర్పాటు చేశారు.క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాలిని మాట్లాడుతూ కంటి వెలుగులో భాగంగా మొదటి రోజు 105 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, 30 మందికి ఐ డ్రాప్స్, 25 మంది అద్దాలు పంపిణీ చేశామని తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తామని, 20రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని అందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎల్.రాంచందర్, ఎంవీఐ శ్రీనుబాబు, ఏవో శ్రీనివాస్ రావు, కంటి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



పెండింగ్ పనులపై మేయర్ కు వినతి

నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి సోమవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. పలు కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం కోసం సుమారు రూ. 4 కోట్ల 44 లక్షల మేర నిధులు కావాలని ఆమె మేయర్ దష్టికి తీసుకెళ్లారు. అలాగే డివిజన్లకు కావలసిన అండర్ గ్రౌండ్ డ్రయినేజ్ నిర్మాణం పనులు, నాలా రీసెల్డింగ్ పనులను కేటాయించేందుకు తన సంపూర్ణ సహకారం అందజేస్తానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.



మార్కెట్ యార్డ్ స్థలంలో నిర్మాణం కూల్చివేత

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



కీసర మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ స్థల లో ఇంటి నిర్మించడంతో రెవెన్యూ అధికారులు జేసీబీతో కూల్చి వేశారు.కీసర ,కీసర దాయరా గ్రామాల సరిహద్దుల్లో 25 ఫీట్ల రోడ్డు ,ప్రభుత్వ భూమి మిగులు ఉండటంతో అప్పట్లో అధికారులు మార్కెట్ యార్డ్‌కు స్థలం కేటాయించి నిధులు సైతం కేటాయించారు. ఆ స్థలం ఖాళీగా ఉండటం తో కబ్జా చేసేందుకు కొందరు వ్యక్తులు ఆ స్థలంలో రాత్రి కి రాత్రే ఇంటి నిర్మాణం చేసి , బేస్మెంట్ కట్టారు.గ్రామస్తులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇంటి నిర్మాణాన్ని జేసీబీతో కూల్చి వేశారు.ప్రభుత్వ స్థలం లో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే చట్ట పరమైన చర్యలు తప్పవని ఆర్‌డీఓ రవి హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్



మనబడి మన ఊరు కార్యక్రమంలో మొదటి దశలోగా ఆదయ నగర్ ప్రైమరీ పాఠశాల అభివద్ధికి నిధులు మంజూరి కావడంతో సోమవారం కార్పొరేటర్ దీపిక, అధికారులు, ప్రిన్సిపాల్ కలిసి అభివద్ధి పనులను ప్రారంభించారు. అంతేకాకుండా నీటి కొరత తీవ్రత ఉండటం వల్ల అభివద్ధి పనులు చేపట్టాలంటే కూడా ఇబ్బంది కలుగుతోందని కాంట్రాక్టర్లు చెప్పడంతో కార్పొరేటర్ అధికారులతో సంప్రదించి పరిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహించాలి

- కలెక్టర్ అమోయ్ కుమార్
- రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్



నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు వైభవంగా నిర్వహించాలని హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌తో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి కలెక్టర్ మాట్లాడుతూ 21 రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావ రణంలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించుకొని, అధికారులకు దిశా నిర్దేశం చేశామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య,జిల్లా రెవెన్యూ అధికారి లింగ్యానాయక్, డీసీపీ సందీప్‌లు పాల్గొన్నారు.

అనంతరం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై ఆయా శాఖలు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆయా శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిచారు. కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటేలా విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. ప్రధానంగా క్లస్టర్ పరిధిలో, గ్రామాలలో చేపట్టే పెద్ద కార్యక్రమాలైన రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ ఘనంగా నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం కావాలన్నారు. నోడల్ అధికారులు తమ శాఖ ఇచ్చే ఆదేశాలతో పాటు కార్యక్రమ షెడ్యూల్ ప్రకారం 2014కు పూర్వం ఇప్పటి వరకు సాధించిన ప్రగతిపై నియోజక వర్గం వారీగా, గ్రామ, మండల వారీగా నాడు-నేడు పరిస్థితులపై అద్దంపట్టే విధంగా రూపొందించిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయుటకు ఆయా రోజులల్లో శాఖా కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు కరపత్రాలు పంపిణి చేస్తారని, లబ్దిదారుల విజయగాధలు, అభిప్రాయాలను నలుగురికి తెలిపేలా కార్యక్రమాలు రూపొందించాలి అని తెలిపారు. చక్కటి ఫ్లవర్ డెకరేషన్ తో పాటు విద్యుత్ దీపాలతో జిల్లాలోని కొన్ని ప్రధాన కార్యాలయాలతో పాటు దేవాలయాలు, చర్చిలు, ప్రార్థన మందిర ప్రదేశాలను 21 రోజులపాటు విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో జిల్లా ప్రవేశం, ముగింపు ప్రాంతాలలో, జంక్షన్‌లలో ఆర్చీలు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేయనున్నా మన్నారు. అదేవిధంగా కార్యక్రమాల నిర్వహణపై డాక్యుమెంటేషన్‌తో పాటు వీడియో చిత్రికరణ చేయాలని ఆదేశించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరగాలని, ప్రతీ గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలన్నారు. జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ, బోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు, కట్ట మైసమ్మ పూజ, భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు. విద్యుత్ రంగంలో గత పరిస్థితి, నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు- నేడు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివస్, తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు.

జూన్ 9న సంక్షేమ సంబురాలు సందర్భంగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ, అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ, బీసీ కులవత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు. బీసి కుల వత్తుల ఆర్థిక సహాయంపై క్యాబినెట్ సబ్ కమిటీ నివేదిక ప్రకారం మార్గదర్శకాలు అందిస్తామని, దాని ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని, వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో సాధించిన ప్రగతి, కొత్త ఆస్పత్రుల ఏర్పాటు, అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని, వైద్య, ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కేసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని అన్నారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా పారిశుధ్య కార్మికులకు సన్మానం చేయాలని, సఫాయిన్న సలాం అన్న ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.

మిషన్ భగీరథ కింద ఇంటింటికి తాగునీటి సరఫరా, గిరిజ నోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యాశాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలని, ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి, అమరుల సంస్కరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, నర్సింహారెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, సీపీవో మోహన్ రావు , ఆర్డీవోలు మల్లయ్య, రవి, డిఆర్డీవో పద్మజా రాణీ, జిల్లావైద్య అధికారి శ్రీనివాస్,జిల్లా పంచాయతీ అధికారి రమణ మూర్తి, వ్యవసాయ శాఖ అధికారి మేరీరేఖ, డీసీవో శ్రీనివాస్, జిల్లా అటవీ శాఖ అధికారి జానకీరామ్, జిల్లా ఉద్యానవన శాఖ నీరజ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నలుగురు 'నకిలీ ఐటీ అధికారులు'..?

- మరో నలుగురి కోసం గాలింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో సంచలనం రేపిన బంగారం దుకాణం చోరీ కేసులో నలుగురు 'నకిలీ ఐటీ అధికారులు' నిందితులను పోలీ సులు అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. గత శనివారం రెజిమెంటల్ బజార్ సికింద్రాబాద్ మోండా మార్కెట్లోని హర్ష బంగారం దుకాణంలో ఐటీ అధికారుల ముసుగులో ఐదుగురు నిందితులు 1700గ్రాముల బంగారాన్ని చోరీ చేసిన విషయం తెలిసిందే. పట్టపగలు సినీ ఫక్కీలో జరిగిన చోరీ కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ప్రతిష్టాత్మకంగా తీసుకుని విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలో నిందితులు మహారాష్ట్రకు పారిపోయినట్టు గుర్తించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని అనుసరిస్తూ వెళ్లారు. నిందితులు జాకీర్, రహీమ్, ప్రవీణ్, అక్షయ్ పోలీసులకు చిక్కినట్టు తెలిసింది. మరో నలుగురి కోసం గాలింపు కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న నిందితులను టాస్క్ ఫోర్స్ కార్యాలయంలో విచారిస్తున్నట్లు తెలిసింది.

పథకం ప్రకారం రెక్కీ

నగరంలోని బంగారం దుకాణాల్లో చోరీ చేయాలని నిర్ణయించుకున్న నిందితులు పథకం ప్రకారం రెక్కీ నిర్వహించినట్టు తెలుస్తోంది. ఈ నెల 20 నుంచి 27 వరకు హైదరాబాద్‌లోని ప్యాట్నీ సెంటర్లో ఉన్న ఓ లాడ్జిలో నిందితులు బస చేసినట్టు తెలిసింది. 24న ఉదయం 7.30 గంటల సమయంలో నలుగురు, మధ్యాహ్నం 3.30 గంటలకు మరో నలుగురు లాడ్జ్‌కు వచ్చారు. ఎవరికీ అనుమానం రాకుండా రెండు బందాలుగా వచ్చి రెండు వేర్వేరు గదుల్లో బస చేశారు. లాడ్జ్ మేనేజర్‌కు ఎలాంటి అనుమానం రాకుండా ఒకరికొకరు పరిచయం లేనట్టుగానే వ్యవహరించారు. లాడ్జి గది తీసుకునే ముందు మేనేజర్ తిరుపతికి వారి ఆధార్ కార్డులు వాట్సాప్ ద్వారా పంపించారు. వాట్సాప్ చేసిన ఆధార్ కార్డులను రెండు రోజుల తర్వాత 'డిలీట్ ఫర్ ఎవ్రీవన్' కొట్టేశారని తెలిసింది. 27న ఉదయం 10.30గంటలకు ఒక నిందితుడు తన తల్లి మృతి చెందిందని మేనేజర్‌కు చెప్పి హడావుడిగా లాడ్జ్ గదిని ఖాళీ చేశారు. మూడు రోజులకు గాను రూ.3వేలు చెల్లించి లాడ్జ్ నుంచి రెండు బందాలు వెళ్లిపోయాయి. లాడ్జికి 750 మీటర్ల సమీపంలోనే చోరీ జరిగిన దుకాణం ఉంది. పక్కా ప్లాన్‌తోనే రెక్కీ చేసిన ఐదుగురు నిందితులు తాము ఆదాయపన్ను శాఖ(ఐటీ) అధికారులమంటూ ఐడీ కార్డులు చూపించి దుకాణంలోకి వెళ్లగా మిగిలిన ముగ్గురు దుకాణం పరిసరప్రాంతాలను పరిశీలించినట్టు తెలుస్తోంది. నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు పరారీలో ఉన్న మరో నలుగురి కోసం గోవా, ముంబాయ్ తదితర రాష్ట్రాలల్లో తీవ్రంగా గాలిస్తున్నట్టు తెలిసింది.

'అర్హులైన పేదలకు 'డబుల్' ఇండ్లను కేటాయించాలి'

నవతెలంగాణ-కాప్రా



అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఎన్నాళ్లని ప్రశ్నిద్దాం.. పాలకులనే మారుద్దాం.. అంటూ అర్హులైన పేదలకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిం చాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో రాగిడి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తా నుంచి కాప్రా సర్కిల్ మున్సిపల్ ఆఫీస్ వరకు భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం జాప్యం చేస్తూ పేద ప్రజలను తీవ్ర ఇబ్బంది గురి చేస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో లక్షలాదిమంది పేద ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసమే దరఖాస్తు చేసుకుంటే ఇప్పుడు రాష్ట్రంలో నిర్మాణదశలో కేవలం 50,000 వేల ఇండ్లు కూడా లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లను అర్హులకు కేటాయించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిఎడ క్షంలో న్యాయపరంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే కేటాయించిన ఇండ్లను లబ్దిదారులకు అందజేయడంలో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. లబ్దిదారులకు ఇండ్లు కేటాయించే వరకు ప్రభుత్వమే నెలకు రూ.5వేల చొప్పును వారి అద్దె చెల్లించాలని డిమాండ్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలపై ప్రేమ ఉన్నట్టు నాటకాలాడుతున్నాయని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇండ్లు అందించని యెడల టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలతో కలసి భారీ ఎత్తున ధర్నా నిర్వహిస్తమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, టీపీసీసీ సెక్రటరీ పసుల ప్రభాకర్ రెడ్డి, రామిరెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ సెల్ చైర్మెన్ పత్తి కుమార్, కాంగ్రెస్ నాచారం డివిజన్ ఇన్‌చార్జ్ మేడల మల్లికార్జున గౌడ్, మల్లాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగటి సంజీవరెడ్డి, కాంగ్రెస్ మల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ నెల్లుట్ల శీను గౌడ్ , కంటెస్టడ్ కార్పొరేటర్ గడ్డం యాదగిరి, కాంగ్రెస్ హౌసింగ్ బోర్డ్ డివిజన్ ప్రెసిడెంట్ సముద్రాల కృష్ణమూర్తి పాల్గొన్నారు.

జాగ్రత్త.. ఒప్పందం రద్దు చేస్తాం

- స్ట్రీట్ లైట్లపై అసంతృప్తి ఉంది
- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలోని స్ట్రీట్ లైట్ పనితీరుపై అసంతృప్తి వస్తోందని వాటి పనితీరులో మెరుగు పర్చాలని, లేని పక్షంలో ఒప్పదం రద్దుచేస్తామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఇ.ఇ.ఎస్.ఎల్ ఏజెన్సీని హెచ్చరించారు. సోమవారం మేయర్ ఆధ్వర్యంలో కమిషనర్ డీ.ఎస్.లోకేష్ కుమార్, ఇ.ఎస్.సీ. ఇ.ఇ.ఎస్.ఎల్ ఎలక్ట్రిసిటీ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వీధి లైట్ల పనితీరుపై మేయర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఎల్ఇడి స్ట్రీట్ లైట్లు పనితీరుపై ప్రజలు, కార్పొరేటర్‌లు సంతృప్తిగా లేరని, వచ్చిన సమస్యలను కూడా సత్వర పరిష్కారం చేయలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సేవలు అందించని పక్షంలో జీహెచ్ఎంసీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయడానికి వెనుకాడమని ఆమె హెచ్చరించారు. పలువురు కార్పొరేటర్‌లు వారి వార్డుకు సంభందించిన ఫిర్యాదులు చేస్తున్నారని స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సమావేశంలో కూడా సభ్యులు ప్రశ్నించడం జరుగుతుందన్నారు. కనీసం స్ట్రీట్ లైట్ పెట్టలేక పోతున్నామనే ఆవేదన చెందుతున్నారని ఇకనైనా సరైన సేవలు అందించేందుకు మెన్, మెటీరియల్ స్టాక్ సిద్ధంగా పెట్టుకోవాలన్నారు. ఈ విషయంలో వార్డు వారీగా బాధ్యులైన అధికారి నియమించాలని కోరారు. స్టాండింగ్ కమిటీకి హాజరైన కార్పొరేటర్‌లు జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఉన్న సమస్యలను, లోపాలను మేయర్ దృష్టికి తీసుకొచ్చారు. ఫిర్యాదు చేసినా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, అసలు ఎవరు బాధ్యులని కార్పొరేటర్లు ఇ.ఇ.ఎస్ఎల్ అధికారులను నిలదీశారు. ఈ సందర్భంగా కమిషనర్ డీ.ఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ... నెలనెలా బిల్లులు చెల్లిస్తామని, ఆ నిధులను జీహెచ్ఎంసీ సంబంధించిన సేవలకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. గత ఎనిమిది నెలల నుండి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఇకనైనా మెరుగుపర్చాలన్నారు. ప్రతి సర్కిల్‌కి రెండు చొప్పున ల్యాడర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓల్టేజ్ బల్బులు కొరత ఉన్నందున రెండు వారాల్లో 3000 బల్బులు ఆ తర్వాత మరో 3 వేల బల్బులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎప్పటికీ బల్బుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒప్పందం ప్రకారం 5 శాతం బఫర్ స్టాక్ నిర్వహించడం లేదన్నారు. ఈ సమావేశంలో ఇ.ఎస్.సీ జియా ఉద్దీన్, స్టాండింగ్ కమిటీ సభ్యులు శాంతి సైజెన్ శేఖర్, సమీనా బేగం, అబ్దుల్ వాహెబ్, మహమ్మద్ అబ్దుల్ ముక్తాదర్, మహమ్మద్ మాజీద్ హుస్సేన్, మహమ్మద్ రషీద్ ఫరాజుద్దీన్, బండారి రాజ్ కుమార్, వనం సంగీత యాదవ్, రాగం నాగేందర్ యాదవ్, టీ. మహేశ్వరి, ఆర్.సునీత, జోనల్ కమిషనర్లు శంకరయ్య, అశోక్ సామ్రాట్, మమత, పంకజ, శ్రీనివాస్ రెడ్డి, ఇ.ఇ.ఎస్.ఎల్ సంబంధించిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన మంత్రి

నవతెలంగాణ-బేగంపేట్



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగించుకుని లబ్దిపొం దాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. సోమవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తన నివాసం వద్ద సికింద్రాబాద్ మండల పరిధిలోని 29 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను పొందిన లబ్దిదారులు వాటిని గురించి తమకు తెలిసిన వారికి వివరించి సద్వినియోగం చేసుకొనే విధంగా సహాయపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట కార్పొరేటర్ హేమలత, సికింద్రాబాద్ తహసిల్దార్ శైలజ, బీఆర్ఎస్ బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దశాబ్ది వేడుకలు

- మేయర్ మేకల కావ్య



నవతెలంగాణ-జవహర్ నగర్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను అంగరంగ వైభంగా జరుపుకుందామని, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశానికే మోడల్‌గా నిలుస్తుందనిమేయర్ మేకల కావ్య అన్నారు. సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్పొరేషన్‌లో మురుగు సమస్య లేకుండా చూడాలని అధికారుకు ఆదేశాలు జారీ చేశారు. అభివద్ధి పనులతో జవహర్ నగర్ పూర్తిగా మారిపోయిందని, గతంలో అభివద్ధికి నోచుకోక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనేవారని, తెలంగాణ ఏర్పాటు తర్వాతనే దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. రూ. 1.3కోట్ల అభివద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ప్రధానంగా కౌన్సిల్ సమావేశ హాల్ కొత్త భవనం, మురుగు కాలువలు శుభ్రం, మ్యాన్‌హోల్ వంటి సమస్యలు పరిష్కరించాలని కోరారు. దశాబ్ది ఉత్సవాల్లో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆర్వో ప్రభాకర్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.



ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, సంతోష్

నవతెలంగాణ-కాప్రా

ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బ్యాగరి వెంకటేష్, రాథోడ్ సంతోష్ డిమాండ్ చేశారు. అదే విధంగా యూనిఫార్మ్, బుక్స్, టై, బెల్టు, విద్యాసంస్థల్లో కిరాణా షాప్‌లో అమ్మిన ట్టుగా అమ్ముతున్న విద్యాధికారులు పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఈసీఐఎల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు బ్యాగరి వెంకటేష్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల ప్రయివేటు, కార్పొరేట్ యజమాన్యాలు వారి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. కావున మండల, జిల్లా అధికారులు స్పందించి బ్రాంచీల పేరుతో ప్రారంభిస్తున్న పాఠశాలల పైన చర్యలు తీసుకొని మూసివేయాలని డిమాండ్ చేశారు. అనుమతి లేకున్నా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ, అడ్మిషన్ బోర్డు పెడుతున్నా కనీసం మండల, జిల్లా విద్య అధికారులు స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. రాథోడ్ సంతోష్ మాట్లాడవుతూ.. హాస్టల్ బుకింగ్ పేరిట విద్యా ర్థుల దగ్గర నుంచి ముందుగానే డబ్బులు వసూలు చేస్తున్నా చూసి చూడనట్టుగా విద్యాధికారులు వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ముందుగానే యూనిఫామ్స్,బుక్స్, టై, బెల్ట్, తీసుకోవాలని మెసేజ్‌లు చేస్తూ తల్లిదండ్రులను వేధిస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా విద్యధికారులు ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల వ్యవహారాలపై స్పందించకపోతే పెద్ద ఎత్తున్న ఆందోళనలు చేస్తాం అని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాము, మనోజ్, సహాయకార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-మల్కాజిగిరి

దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. సోమవారం ఆనంద్ భాగ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ దశబ్ది ఉత్సావాల సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావే శం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్,సునీత రాముయాదవ్,మీనా ఉపేందర్ రెడ్డి,జితేంద్ర నాథ్,అనిల్ కిషోర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు డీసీ రాజు,ఆల్వాల్ నాగమణి, ఎమ్మార్వో వెంకటేశ్వరులు, డీవై ఎమ్మార్వో రేణుక,ఐరిగేషన్ డీఈ పవన్,ఏఈ పద్మి, హెచ్ఎండీఏ ఈ ఈ పద్మా,డీఈ వెంకట్ రమణ,ఎలక్ట్రికల్ డీఈ సుభాష్,ఏఈ యాదగిరి,మేనేజర్ జీఎం సునీల్ కుమార్, డీజీఎం భాస్కర్, ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐలు రవి కుమార్,నాగరాజు, ఏసీపీ గజనంద్, డీఈ లు మహేష్, లౌక్యాఎంటమలాజీ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ ఓ శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలాజీ, ఎస్సీ సోషల్ వెల్ ఫేర్ వినోద్, ఎంఈఓ మధన చారి, పీ ఓ మల్లి కార్జున్,ఆల్వాల్ పీ ఓ మధుసూదన్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై కీసర ఎంపీపీ సమీక్ష

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ అన్నారు .సోమవారం కీసర మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై అధికారులు ,ప్రజాప్రతినిధులతో సమీక్షించారు. అవతరణ వేడుకలు వైభవంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలను ,అధికారులను భాగస్వామ్యం చేస్తూ ఉత్సవాలు ఘనంగా చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ బెస్త వెంకటేష్ ,తహశీల్దార్ గౌరీ వత్సల్యా ,వైస్ చైర్మెన్ బి.సత్తి రెడ్డి, ఎంపీఓ నంద కిషోర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ,అధికారులు పాల్గొన్నారు.

చిన్నారుల కల.. నెరవేరిన వేళ

- కూచిపూడి, అల్లికలు, చిత్రలేఖనం, కుట్టడంలో ప్రత్యేక క్లాసులు
- శిబిరంలో 50మంది చిన్నారులకు ఉచిత శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో



మలక్‌పేట్‌లోని చంచల్‌గూడ కాలడేరా పాఠశాల ప్రాంగణంలో బాలభవన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరం చిన్నారులతో సందడి గా మారింది. వేసవి సెలవుల్లో చిన్నారు ల్లోని సృజనాత్మకతను వెలికి తీసి ప్రోత్సహించేందుకు వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో తోడ్పడుతున్నాయి.

ఉచితంగా కూచిపూడి నృత్య శిక్షణ

ఈ క్రమంలో చంచల్‌గూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాల్ భవన్ కేంద్రంలో కాలడేరా పాఠశాల ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య శిక్షణ, అల్లికలు, చిత్రలేఖనం, కుట్టడం వంటి అంశాల్లో ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. పాతబస్తీ నుంచి సుమారు 50మంది చిన్నారులు శిబిరంలో శిక్షణ పొందుతున్నారు.

అదేవిధంగా ఖర్చుతో కూడుకున్న కూచిపూడి నృత్య శిక్షణను బాల్ భవన్ కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వడంతో చాలామంది చిన్నారులు ఉత్సాహం చూపిస్తున్నట్టు ఉపాధ్యాయులు చెబుతున్నారు. చిత్రలేఖనంలోనూ చిన్నారులు తమ ప్రతిభను కనబరుస్తున్నారు. ఉన్ని దారాలతో చిన్న చిన్న అల్లికలతో కాకుండా వృధాగా పడేసిన డబ్బాలు ప్లాస్టిక్ గ్లాసులతో అందమైన వస్తువుల ను తయారు చేసేందుకు ఈ శిబిరంలో ప్రత్యేక శిక్షణ అంది స్తున్నట్టు బాల్ భవన కేంద్రం సూపరిటెండెంట్ ఆకుల విజయలక్ష్మి వివరించారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించిన నాటి నుంచి ప్రారంభమైన శిక్షణ శిబిరాన్ని జూన్ రెండు వరకు కొనసాగిస్తామని తెలిపారు.

3 ఏండ్లుగా నిర్వహిస్తున్నాం

ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని మూడేండ్లుగా నిర్వహిస్తున్నాం. ప్రతియేటా వేసవి సెలవుల్లో ఈ శిబిరాన్ని కొనసాగి స్తాం. ఈ శిక్షణ శిబిరాన్ని ప్రతీ ఒక్క విద్యార్థి ఉపయోగిం చుకోవాలని, వారి వారి ప్రతిభా సృజ నాత్మకతను వెలికి తీసేందుకు ఇదోక మంచి అవకాశం. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని కోరుతున్నాం.

-ఎం. వెంకట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు,



మంత్రిని కలిసిన స్కౌట్స్ అధికారులు

నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ ఫైర్ సిబ్బంది అక్రమంగా తమ గేట్‌ను కూల్చివేశారని ఆరోపిస్తూ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను స్కౌట్స్ అధికారులు సోమవారం కలిసి తమ వ్యధను వెళ్ల బుచ్చుకున్నారు. సికింద్రాబాద్ ఎస్పీ రోడ్డులో 1930 నుంచి స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయం కొనసాగుతుంది. కాగా 70వ దశకంలో ఈ కార్యాలయం ముందు ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా పక్కనే మరో భవనాన్ని నిర్మించారు. ఈ క్రమంలో రెండు భవనాలకు మధ్యన స్కౌట్స్ అండ్ గైడ్స్ కు చెంది ఉన్న బెట్ గేట్ ను శనివారం ఉదయం డీఎఫ్ఓ, ఎస్ఎఫ్ఓ వారి సిబ్బంది తో కలిసి కూల్చివేసి దారిని మూసివేశారు. ఇదే విషయం స్కౌట్స్ అధికారులు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దష్టికి తీసుకు వెళ్లగా అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి రమేష్ చందర్, సహాయ జిల్లా కమిషనర్ డాక్టర్ ఎం.హెచ్.బతేన, జిల్లా కార్యనిర్వహక కమిషనర్ ఎస్ విజయభాస్కర్, స్కౌట్ మాస్టర్లు విష్ణు ప్రసాద్, వనం రాజులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

నవతెలంగాణ-కాప్రా



ఏఎస్ రావు నగర్ డివిజన్‌లో వివిధ కాలనీల్లో రూ. 227.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి , కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిలు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. డివిజన్‌లోని మహేష్ నగర్ కాలనీలో రూ. 35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు, జపనీస్ పార్క్ లో రూ. 39 . 50 లక్షల వ్యయంతో వాచ్మెన్ రూము, టాయిలెట్ల పనులు , రూ. 12 . 50 లక్షల వ్యయంతో సీనియర్ సిటిజన్ గ్రౌండ్, ఏఎస్ రావు నగర్ లో జిమ్ పరికరాల ఏర్పాటు పనులు , రూ. 20 లక్షల వ్యయంతో జీ బ్లాక్ ఏఎస్ రావు నగర్ లో సీసీ రోడ్లు, అరుల్ కాలనీలో రూ. 38.50 లక్షల వ్యయం తో సీసీ రోడ్లు, భవాని నగర్ లో రూ. 12.50 లక్షలతో జిమ్ పరికరాల ఏర్పాటు, చంద్ర నగర్ లో రూ. 41.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం , గాంధీనగర్ లోని స్మశాన వాటిక అభివద్ధి కొరకు రూ. 28 లక్షలతో పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. మాజీ కార్పొరేటర్ పాజ్జూరి పావని మణిపాల్ రెడ్డి, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, కాప్రా డీసీ శంకర్ , కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు , భద్రయ్య,, ఈఈ హరిలాల్ , ఏఈ కీర్తి , బీఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

సివిల్స్‌లో మెరిసిన నగర తేజం



ఐదో ప్రయత్నంలో అద్భుత విజయం

నవతెలంగాణ-బోడుప్పల్

పట్టుదల ఉంటే సాధించలేని ఏదీ లేదు అని నిరూపించాడు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మూడవ డివిజన్‌లో నివాసముంటున్న శివ శంకర్ రెడ్డి, రజితల కుమారుడు శ్రావణ్ కుమార్ రెడ్డి.. నాలుగు ప్రయత్నాల్లో ఫెయిలైనా.. ఐదో ప్రయత్నంలో సూపర్ సక్సస్ అయ్యాడు. సివిల్స్ లో మెరిశారు. ఆల్ ఇండియా 426వ ర్యాంక్ సాధించి సత్తా చాటాడు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి , నాయకులు ఈశ్వర్ రెడ్డితో కలిసి వారి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనుమానస్పద స్థితిలో యువకుడి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్‌నగర్‌లో అనుమాన స్పద స్థితిలో ఓ యువకుడి మృత దేహం లభ్యమైంది. ఈ ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద అంబర్‌పేట నగర పంచాయతీ పరిధి కుంట్లూర్‌లోని పాపాయి గూడ చౌరస్తా వద్ద కుళ్లిన మృత దేహం ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే పోలీసులు ఘటనాస్థలానికి చేరుకున్నారు. ఆ స్థలం వద్ద లభించిన ఫోన్ ఆధారంగా, వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ములుగు జిల్లా పంచోతుకుల పల్లి కి చెందిన అల్లేవుల రాజేష్(24)గా గుర్తించారు. 2021లో ఇబ్రాహీం పట్నం నియోజకవర్గ పరిధిలోని శ్రీ ఇందు కళాశాలలో బీ టెక్ పూర్తి చేశాడు. కానీ ఏ ఉద్యోగం రాలేదు. కొన్ని రోజుల తర్వాత అతను తన స్నేహితుడు అయిన సాయి ప్రసాద్‌తో కలిసి హాస్టల్ లో ఉంటున్నాడు. తన కొడుకు ఈ నెల 26న తనతో ఫోన్ లో మాట్లాడారని..29న శవమై కనిపించినట్లు మృతుడి తండ్రి పరుశురాములు విలపించారు. అతని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నియోజకవర్గ పరిధిలోని సమస్యలు పరిష్కరిస్తా



- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - వనస్థలిపురం

నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వనస్థలిపురం డివిజన్‌కు గతంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. దానిలో భాగంగా సోమవారం ఒక కోటీ 85 లక్షలా 80 వేల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. సద్గురు నగర్ రోడ్డు నంబర్ 2, రోడ్డు నంబర్ 1 వద్ద సీసీ రోడ్డు, వనస్థలిపురంలోని కాంప్లెక్స్ ఏరియాలోని ఫ్లాట్ నెంబర్ బి-202 నుండి ప్లాట్ నెంబర్ బి -196(జడ్పీహెచ్‌ఎస్ వనస్థలిపురం పక్కన) వరకు సీసీ రోడ్డు, హస్తినాపురం ఈస్ట్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద సిగ్నల్ నుండి గౌతమ్ మోడల్ స్కూల్ వరకు, పీఎల్‌నెం.64 నుండి కమ్యూనిటీ హాల్ వరకు, పీఎల్‌నెం.102 నుండి పీఎల్‌నెం.94/ఎ పీఎల్‌నెం వరకు సీసీ రోడ్డు, శ్రీ శ్రీనివాసపురం రోడ్డు నెంబర్ 11 వద్ద బీటీ రోడ్లకు మరమ్మతులు, పద్మావతి కాలనీ బస్ స్టాప్ నుండి ఆర్టీసీ కాలనీ జంక్షన్ వరకు, వనస్థలిపురంలోని అభ్యుదయ నగర్ కాలనీ వద్ద బాగా దెబ్బతిన్న రహదారిని పునరుద్ధరించడం తదితర పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా ప్రజలకు కొంత మేర ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ వెంకటేశ్వరరెడ్డి, వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు చింతల రవికుమార్ గుప్తా, ఎల్బీనగర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకులు ముద్ద కళ్యాణ్, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, గడ్డం మల్లేష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, సంజయ్, గడాల రాజు, నవీద్, క్రాంతి, పలువురు పాల్గొన్నారు.

కాలనీలోని ప్రతి సమస్యనూ పరిష్కరిస్తా



- కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

నవతెలంగాణ-వనస్థలిపురం

కాలనీలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని బీఎన్ రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్ 2 లో చేపట్టిన సీసీ రోడ్ పనులను సోమవారం జీహెచ్ఎంసీ డీఈ దామోదరరావుతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు పీవీబీ డి.శర్మ, ప్రధాన కార్యదర్శి యాదగిరి, సుబ్బారావు, పార్టీ డివిజన్ కార్యవర్గ సభ్యుడు మహేందర్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, పవన్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ వర్కర్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ పేదలకు వరం

- మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

తెలంగాణ డయాగ్నొస్టిక్స్ సెంటర్ పేదలకు వరం అని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన 'తెలంగాణ డయాగ్నొస్టిక్స్' పథకంలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ బస్తీ దవాఖాన నందు తెలంగాణ డయాగ్నొస్టిక్స్ కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణ రావు, కమిషనర్ వంశీ కృష్ణలతో మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం మాత్రమే కాదు, నాణ్యమైన రోగ నిర్ధారణ పరీక్షలు సైతం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఆ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని చెప్పారు. ఇక్కడ 51 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలకు అందుబాటులో మరో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల అవసరాల దృష్ట్యా పీర్జాదిగుడలో ఒక డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య అధికారాలకు విజ్ఞప్తి చేశారు. క్షయ రహిత సమాజమే లక్ష్యంగా డబ్ల్యూహెచ్ వో వారి సహకారంతో టీబీ వ్యాప్తి గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు వ్యాధి నిర్ధారణ, నివారణ కోసం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసినట్లు వివరించారు. తర్వాత వివిధ డివిజన్ల కార్పొరేటర్లు మాట్లాడుతూ పేదల జేబులకు చిల్లులు పడుతున్నాయని...ఇలాంటి సమయాల్లో ఈ కేంద్రం వారికి ఎంతో ఉపయోగపడుతుందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో నారాయణరావు మాట్లాడుతూ తెలంగాణ డయాగ్నొస్టిక్ కేంద్రం ద్వారా అన్ని రకాల రక్త పరీక్షలు, షుగర్, థైరాయిడ్, బీపీ, కిడ్నీ, లివర్, కొవ్వుతో పాటు 45 రకాల సాధారణ పరీక్షలను ఉచితంగా చేస్తున్నట్లు వివరించారు. ప్రజలందరూ దీని సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు సుబాష్ నాయక్, కౌడే పోచయ్య, నవీన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, బండారి రవీందర్, శ్యామల సాయిలు, డాక్టర్ భార్గవి, సీనియర్ నర్స్ మోనిక, ప్రజలు తదితరలు పాల్గొన్నారు.

'కమ్యూనిటీ హాల్‌ను ఆక్రమించి

శాశ్వత వార్డు కార్యాలయంగా మార్చే ప్రక్రియను అడ్డుకుంటాం'





నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని ఇంద్రప్రస్థ కాలనీ కమ్యూనిటీ హాల్‌ను జీహెచ్‌ఎంసీ అధికారులు ఆక్రమించి శాశ్వతంగా వార్డు కార్యాలయంగా మార్చే ప్రక్రియ అన్యాయమని, దీనిని అడ్డుకుంటామని డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దెంది శశిధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 ఏళ్ల కిందట మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వంలో కాలనీ వాసుల వెల్ఫేర్ అసోసియేషన్ సొంత నిధులు 50 శాతం, గవర్నమెంట్ నిధులు 50 శాతంతో ఇంద్రప్రస్థ కమ్యూనిటీ హాల్ ను నిర్మించినట్లు గుర్తు చేశారు. దీనిని కాలనీ వాసులు యోగా, సాంస్కృతిక కార్యక్రమాలు, మతపరమైన పండుగలు, పెళ్లిళ్లు, వివిధ సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని వివరించారు. అధికార దాహంతో జీహెచ్‌ఎంసీ అధికారులు కాలనీ ప్రజలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ హాల్‌ను కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను వార్డ్ ఆఫీస్ గా మార్చే ప్రక్రియను మానుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్భలంతోనే కమ్యూనిటీ హాళ్లను వార్డ్ ఆఫీస్‌లుగా మార్చడానికి పూనుకున్నారని, జీవో 58-59 పేరిట అవకతవకలు జరుగుతున్నాయని, వీటికి పూర్తి బాధ్యత ఎమ్మెల్యే వహించాలని అన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి ఆధ్వర్యంలో కాలనీ వాసులతో కలిసి వినతి పత్రం అందజేసినట్లు శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మేఖల ప్రదీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి, కాలనీ వాసులు ఎమ్ విశ్వనాథం, కాలనీ సెక్రటరీ మోహన్ గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, అంజన్ రెడ్డి, బాబు, హస్తినాపురం కార్యకర్తలు సాయిరాం రెడ్డి, పరమేష్ యాదవ్, పోగుల నర్సింహా, మేడి మహేష్, సచిన్ నాయక్, మన్య క్రిష్ణ, మహేష్, శివ పాల్గొన్నారు.

సొమ్ము ఒకడిది సోకు ఒకడిది

- ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ - ఘట్కేసర్

సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్న చందనంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరు ఉందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి విమర్శించారు. సోమవారం ఘట్కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ అభివృద్ధి చేస్తు ంటే..రాష్ట్ర ప్రభుత్వం పేరుకే అభివృద్ధి చేస్తున్నట్లు నటిస్తు ందని ఆరోపించారు. ఇప్పటివరకు కేంద్రం డంపింగ్ ఆడ్, వైకుంఠధామాలకు రూ.12 కోట్లను తెలంగాణ ప్రభుత్వానికి నిధులు కేటాయించి ందని..అందులో ఘట్కేసర్ మండల అభివృద్ధికి రూ.70 లక్షలు నిధులు కేటాయించిందని పేర్కొన్నారు. ఇందుకు బహిరంగ సభలో సాక్షాదారాలతో సహా నిరూపించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఇప్పటివరకూ రాష్ట్ర ప్రభుత్వం, మంత్రి మల్లారెడ్డిలు ఏమి అభివృద్ధి పనులు చేశారని ప్రశ్నించారు. నిధుల కేటాయింపుల విషయంలో చర్చకు సిద్ధమా అని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి సవాల్ విసిరారు.

ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకూ పోరాడుతాం

- సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య



నవతెలంగాణ-తుర్కయాంజల్

అర్హులైన పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకూ పోరాడుతామని సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య అన్నారు. తుర్కయాంజల్ మున్సిపల్ సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం ఇటీవల దరఖాస్తులు చేసుకున్న వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. తర్వాత సూపరింటెండెంట్ జ్యోతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుర్కయంజాల్ సీపీఎం మున్సిపల్ కన్వీనర్ డి. కిషన్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాకు సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడారు. తుర్కయాంజల్ మున్సిపల్ ప్రాంతంలో అనేక గ్రామాల్లో ఇండ్ల స్థలాలు లేక ఎంతో మంది నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులు సుమారు 4000 మంది ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని గుర్తుచేశారు. ఇంకా నిరుపేదలను గుర్తించి ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములలో వారందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భూములను డైరెక్ట్‌గా హెచ్ఎండీఏ పేరుతో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ చేసి పెద్దలకు కట్టబెడుతోందని ఆరోపించారు. నిరుపేదలకు స్థలాలు మాత్రం భూములు లేవని అంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా సమస్య తీవ్రతను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు, స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు అంతా ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం స్పందించకుంటే ప్రభుత్వ భూములను మేమే గుర్తించి...పేదలను సమీకరించి గుడిసెలు వేయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు జి కవిత, జిల్లా కమిటీ సభ్యులు ఈ నరసింహ, సీపీఎం నాయకులు ఎం. సత్యనారాయణ, ఐ. భాస్కర్, కె.శంకర్, జె.ఆశీర్వాదం, ప్రకాష్ కారత్, పెంటయ్య, శంకరయ్య, మాధవరెడ్డి, కే. శారద, రత్నమ్మ రోజా రాణి, శివ ప్రసాద్, నాగయ్య, పుల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత, అభివృద్ధిలో తగ్గేదేలే



- ఎమ్మెల్యే బలాల

నవతెలంగాణ-సంతోష్ నగర్

మలక్‌పేట్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల అభివృద్ధి, నాణ్యత ప్రమాణాలలో తగ్గేదేలే అని ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. సీఎం కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్, హైదరాబాద్ ఎంపీ ఓవైసీ ఆదేశం మేరకు అక్బర్ డివిజన్ పరిధిలోని ఉచిత ఆధార్ కార్డు కార్యక్రమాన్ని సోమవారం కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధార్ కార్డు ఎన్రోల్మెంట్ కరెక్షన్, ఆధారిత మొబైల్ నెంబర్‌ను యువత వినియోగించుకోవాలని కోరారు. నిరుపేదలు ఉచిత ఆధార్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలపై ఉక్కు పాదం



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు ఉక్కు పాదం మోపారు. మేడిపల్లి తహసీల్దారు మహిపాల్ రెడ్డి అదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సునీత ఆధ్వర్యంలో సర్వే నెంబరు 63/28 నుండి 63/39 వరకు గల ప్రభుత్వ భూముల్లో కబ్జా చేసి చేపట్టిన నిర్మాణాలను జేసీబీ సాయంతో సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ బోడుప్పల్ ప్రభుత్వ భూముల్లో నకిలీ పట్టాలు సృష్టించి, కొంత మంది ఇంటి స్థలాలు విక్రయించి నిర్మాణాలు జరుపుతున్నారని తెలిపారు. అలాంటి భూములను ఎవరు కూడా కొనుగోలు చేయకూడదని పలుమార్లు చెప్పడం జరిగిందని గుర్తుచేశారు. కానీ కొంత మంది ఇవేమీ పట్టించుకోకుండా కావాలనే నిర్మాణాలు చేపడుతున్నారని, అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కొన్ని నిర్మాణాల అంశం కోర్టు పరిధిలో ఉందని.. న్యాయస్థానంలో అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించిన అనంతరం కోర్టు తీర్పు ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాధవి

నవతెలంగాణ - ఘట్కేసర్

తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే కార్యక్రమాలను చేపట్టనున్నట్లు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె. మాధవి తెలిపారు. ఘట్కేసర్ మండలం అవుషాపూర్‌లో బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపీ సంస్థగత అభివృద్ధికితో పాటు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం ద్వారా మోడీ తొమ్మిదేళ్ల పాలనలో సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంట్ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు మోడీ ప్రజా సంక్షేమ ఫలాల గురించి వివరించడానికి జూన్ 1 నుండి 30 వరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం చేపట్టనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం గడప గడపకూ వెళ్లే విధంగా పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని, దీంతో పాటు బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కోరారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి మాట్లాడుతూ జోకర్ మంత్రిగా చామకూర మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గం పరువు తీస్తున్నారని, సమస్యలపై మాట్లాడకుండా వాటిని తప్పుదారి పట్టించే విధంగా మంత్రి చర్యలు ఉన్నాయని మండిపడ్డారు. జిల్లా కలెక్టరేట్‌లో దశాబ్ది ఉత్సవాల సమావేశంలో రైతు సమస్యలపై ప్రశ్నించిన మహిళా ఎంపీటీసీని కలెక్టర్, మంత్రి కండ్ల ముందే బయటకు ఈడ్చివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జాతీయ కార్యవర్గం సభ్యులు నానావత్ బిక్కు, నాథ్ నాయక్, ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఇంచార్జి వేమ్ నరేందర్, కార్యదర్శులు విజయ్ కుమార్, తిరుమల్రెడ్డి, విఘ్నేష్, అమర మోహన్ రెడ్డి, కాలేరు రామోజీ, పోచారం మున్సిపల్ కౌన్సిలర్ గొంగళ్ల మహేష్, నాయకులు గుండ్ల ఆంజనేయులు, ప్రభంజన్ గౌడ్, నానావత్ సురేష్ నాయక్, విప్పర్ల హనుమాన్, ఏనుగు మచ్చేందర్ రెడ్డి, మెట్టు నర్సింహ రెడ్డి, ఇతర మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'ఓటరు కార్డు పట్ల నిర్లక్ష్యం వద్దు'



నవతెలంగాణ- మీర్‌పేట్

ఓటరు కార్డు పట్ల నిర్లక్ష్యం వద్దు, అది మన బాధ్యత అని మీర్‌పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కే.శిశుపాల్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ ఓటర్ కార్డు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ కార్డు గుర్తింపులో సాంకేతిక లోపాలు ఉంటే ఎన్నికల సంఘం సరిచేయాలని కోరారు. ప్రజలందరూ జూలై 1 తేదీ వరకు ఓటర్ లిస్ట్ నమోదు జాబితాలో తమ పేర్లు ఉన్నాయో లేదో ఆన్లైన్లో చూసుకోవాలి పేర్కొన్నారు. ఒకవేళ ఓటు హక్కు లేనట్లయితే వెంటనే అధికారిక వెబ్సైట్ లో, మీసేవ కేంద్రాల్లో కొత్త ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు.

కేసీఆర్ హయాంలో ఆలయాల అభివృద్ధి



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

సీఎం కేసీఆర్ హయాంలో ఆలయాలు ఎంతో అభివృద్ధి చెందాయని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ఖిల్లా మైసమ్మ ఆలయ అభివృద్ధి కోసం మంజూరైన కోటి రూపాయల నిధులు, ఆధునీకికరణలపై దేవాలయ చైర్మన్ గొడుగు శ్రీనివాస్, ఎండోమెంట్ డీఈ ఓం ప్రకాష్, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలోని ఐదు దేవాలయాలకు రూ.5 కోట్ల నిధులను సీఎం కేసీఆర్ మంజూరు చేశారని తెలిపారు. అందులో భాగంగానే ఖిల్లా మైసమ్మ దేవాలయానికి కోటి రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. ఆలయ ఆధునీకికరణ పనులను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాజీద్, సభ్యులు మురళీధర్ రెడ్డి, సునీల్ యాదవ్, దీపు, ఆలయ ఈఓ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి

బ్రహ్మోత్సవాల్లో మంత్రి సబిత..

ఆర్కేపురంలోని సౌభాగ్యపురం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో సోమవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, నేలకొండ శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి గౌడ్, గొడుగు శ్రీనివాస్, సాజీద్, కంచర్ల శేఖర్, వెంకటేష్ గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీరాములు, శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి సాయిలు గౌడ్



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న సీపీఐ ప్రజా గర్జనను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి డీ.జీ సాయిలు గౌడ్ కోరారు. మేడిపల్లిలో జరిగిన కార్యక్రమంలో వచ్చే నెల 4న కొత్త గూడెంలో జరిగే ప్రజా గర్జన గోడ పత్రికను సోమవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిలు గౌడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా ఉద్యమాలను చేపట్టినట్లు గుర్తుచేశారు. కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చిన అనంతరం అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేసిందని ఆరోపించారు.పేద ప్రజల ప్రయోజనాలను పక్కన పెట్టి కేవలం అధాని, అంబానీల ప్రయోజనాల కోసమే మోడీ సర్కారు పనిచేస్తుందని వాపోయారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అయినా పేదల కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి ఎండీ అన్వర్, బీకేయంయూ మండల అధ్యక్షులు భూతం ఐలయ్య, మల్లికార్జున్ నగర్ శాఖ కార్యదర్శి సాంబశివరావు, ఇంద్రానగర్ శాఖ కార్యదర్శి మాచర్ల కనకయ్య, వీరారెడ్డి నగర్ శాఖ కార్యదర్శి దండు మదర్, హేమ నగర్ శాఖ కార్యదర్శి ఉప్పల కొమురయ్య, కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు



- 15 బైకులు స్వాధీనం

నవతెలంగాణ-బోడుప్పల్

రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. మేడిపల్లి పీఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మల్కాజిగిరి ఎస్వోటీ డీసీపీ ఆర్.గిరిధర్ వివరాలు వెల్లడించారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంకు చెందిన గొల్లపూడి చందు..నగరంలో వనస్థలి పురంలో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇతడు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఇంటి బయట తాళాలు వేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలించి, వాటిని అమ్మి అలా వచ్చిన డబ్బులతో జల్సాలకు అలవాటు పడ్డాడు. ఇతడు మేడిపల్లి, మల్కాజిగిరి, వనస్థలిపురం పీఎస్‌ల పరిధిలో సుమారు 13 దొంగతనాలకు పాల్పడి 15 ద్విచక్ర వాహనాలు దొంగిలించినట్లు తెలిపారు. షాద్ నగర్‌కు చెందిన పి.గోపి నాయక్ మల్కాజిగిరి పరిధిలో నివాసం ఉంటున్నాడు. జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసి గతంలో జైలుకు వెళ్ళాడు. జైలు నుంచి వచ్చిన తరువాత అతనిలో ఎలాంటి మార్పు రాలేదు. సోమవారం బోడుప్పల్ సిగ్నల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా మేడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు. ఇతని వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మొత్తం 15 ద్విచక్ర వాహనాల్లో మూడింటికి మాత్రం ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఆర్.గిరిధర్ వివరాలు వెల్లడించారు. అనంతరం నేరస్థులను పట్టుకోవడంలో విశేషంగా కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ సమావేశంలో మల్కాజిగిరి ఏసీపీ నరేష్ రెడ్డి, మేడిపల్లి సీఐ గోవర్ధన గిరి, డీఐ డి.ప్రవీణ్ బాబు, మల్కాజిగిరి డీఐ ఎస్.రవి బాబు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

'చలివేంద్రాలు దాహార్తిని తీరుస్తాయి'



నవతెలంగాణ - చైతన్యపురి

చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయని మహేశ్వరం బీజేపీ కన్వీనర్ ధీరజ్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలో ఏర్పాటు చేసిన మజ్జిగ, చలివేంద్రం కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనం తరం వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మ వారి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్ర మంలో అందెల శ్రీరాములు, డివిజన్ అధ్యక్షుడు ముంతా రాములు, బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వర్సటిలిటి ఆఫ్ ఉడ్ అనే థీమ్‌తో సెమినార్'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కెనడియన్ ఉడ్ సారథ్యంలో వర్సటిలిటి ఆఫ్‌ఉడ్ అనే థీమ్‌తో సెమినార్‌ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెనడియన్ ఉడ్ టెక్నికల్ సర్వీసెస్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జిమ్మీ థామస్ మాట్లాడుతూ.. కెనడియన్ ఉడ్‌గా ప్రసిద్ధి చెందిన బ్రిటీష్ కొలంబియా (బిసి), ప్రావిన్షియల్ ప్రభుత్వ క్రౌన్ కార్పోరేషన్, ఫారెస్ట్రీ ఇన్నోవేషన్ కన్సల్టింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఎఫ్ఐఐ ఇండియా) హైదరాబాద్ నగరంలో వర్సటిలిటి ఆఫ్ ఉడ్ అనే థీమ్‌తో సెమినార్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.`కెనడా నుంచి బాధ్యతాయుతంగా మూలం చేయబడిన కలపతో తయారు చేయబడిన విస్తృత శ్రేణి దరఖాస్తులపై భారతదేశంలో స్థిరమైన కలప కోసం పెరుగుతున్న డిమాండ్‌పై దృష్టి సారించిందన్నారు.ఈ ఈవెంట్‌లో తయారీదారులు, కాంట్రాక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు, బిల్డర్లు, డెవలపర్లు నుంచి అధికంగా స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. ఇ-డోర్స్ డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, పి.ఎల్. నారాయణ, నెస్కా హెూమ్స్ వ్యవస్థాపకులు ఆర్టియస్, ఇంటీరియర్ ఉత్పత్తుల విక్రయాల విస్తరణ డైరెక్టర్ దీపక్ గుప్తా పాల్గొన్నారు.

అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యనందించడం అభినందనీయం..

జోయ్ బెల్స్ స్కూల్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ బోయినీ దర్శన్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయమని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ పరిధిలోని కుమ్రాజీగూడ ప్రాంతంలోని తుల్జా భవాణి ఆలయం ఎదురుగా గురుకృప శిక్షణ కేంద్రం(జీకేఎస్కే) పౌండేషన్ సౌజన్యంతో పౌండేషన్ అధ్యక్షులు కంద్రు వినోద్ కుమార్ పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన జోయ్ బెల్స్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతి థులుగా ఆయన పాల్గొని, ఆతిథులుగా గుడిమ ల్కాపూర్ డివిజన్ కార్పోరేటర్ దివంగత దేవర కరుణాకర్ తనయులు, నాయకులు దేవర వంశీలు హాజరై ప్రముఖులు సర్వేపల్లి రాధాకృష్ణ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వళనతో ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద, బడుగు, కూలీనాలి చేసుకునే బతికే బలహీన వర్గాల చిన్నారులను ఫీజులు చెల్లించి చదివించుకోవాలని స్థితిలో నేడు ఉన్నారన్నారు. అలాంటి వారినీ కూడా విద్యావంతులను చేయాలనే తలంపుతో పిల్లలకు తక్కువ ఫీజ్ తో విద్యనందించడం గర్వంగా ఉందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా వ్యాపారంగా నడుస్తున్న ఈ రోజుల్లో అందరికీ విద్యానందించాలనే దృక్పదంతో పాఠశాలఅను ప్రారంబించడం పై సంతోషం వ్యక్తం చేశారు. మా వంతుగా కృషి ఉంటుందని తెలిపారు. సంస్థ అధ్యక్షులు కంద్రు వినోద్ కుమార్ మాట్లాడుతూ.. సేవా భావంతో ఏ తరగతి చదివే విద్యార్థికైన ఏడాదికి 5 వేల రూపాయలు మాత్రమే స్కూల్ ఫిజ్‌తో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. అన్ని రకాల పర్మిషన్లతో అన్ని విధాల ప్రమాణాలతో విద్యార్థులకు విద్యను అందించడానికే ధ్యేయంగా ఈ సంస్థ ముందుకు నడుస్తుందని సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్ కాంగ్రేస్ పార్టీ కాంటెస్టేడ్ కార్పోరేటర్ వేణు గౌడ్, నేతలు బీజేపీ జోన్నకుంటి మధుసూదన్, టీడీపీ ఈ నర్సింగ్ రావు, నవభారత్ సేవా సంఘం అధ్యక్షులు మదిర సత్యనారాయాణ, జీకేఎస్కే పౌండేషన్ అధ్యక్షులు కంద్రు వినోద్ కుమార్, ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, కార్యదర్శి అర్జున్, సహాయ కార్యదర్శి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



అవునూరి సాయి కృష్ణ వ్యవస్థాపకుడు, నేషనలిస్ట్ హబ్ స్వాతంత్ర వీర్ సావర్కర్ 140వ జయంతి సందర్భంగా కార్వాన్ భాగ్యనగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్‌లోనివాళులు అర్పించిన స్వతంత్ర వీర్ సావర్కర్ అసోసియేషన్ సభ్యులు.. నవతెలంగాణ-ధూల్‌పేట్

స్వాతంత్ర వీరసవర్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి తెరాసత్ అలీ బాక్రి.
నవతెలంగాణ-ధూల్‌పేట్



లష్కర్‌లో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

- అధికారులకు డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ ఆదేశాలు



నవతెలంగాణ-ఓయూ:

పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రస్థానం చాటడంతో పాటు గడచిన తొమ్మిదేండ్లలో సికింద్రాబాద్ లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియచెప్పేలా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. జూన్ 2 నుంచి మూడు వారాల పాటు సాగే ఈ ఉత్సవాలు తెలంగాణ పండుగ వాతావంరణంలో జరుపాలని అయన సూచించారు. దశాబ్ది ఉత్స వాల వేడుకల పై సికింద్రాబాద్ పరిధిలోని వివిధ విభాగాల అధికారులతో డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ సోమ వారం సితాఫలమండీ లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.దశాబ్ది ఉత్సవాల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యంగా పదేండ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పరిపాలనలో సాధించిన గుణాత్మక అభివృద్ధిని ప్రజలకు విపులీకరించాలా ఏర్పాట్లు జరపాలని సూచించారు. ఈ మూడు వారాల ఉత్సవాల విశిష్టతను, ప్రాముఖ్యత ప్రాశస్త్యాన్ని గుర్తించాలని సూచించారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలను రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూనే సికిం ద్రాబాద్ నియోజకవర్గ స్థాయిలో కూడా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. జూన్ 2న అవతరణ దినోత్సవ వేడుకలు మొదలు కొని అన్ని నిర్ధారిత తేదిల్లో, జూన్ 4వ తేదీ ఆదివారం సురక్షా దినోత్సవం, జూన్ 5వ తేదీ సోమవారం తెలంగాణ విద్యుత్తు విజయో త్సవం, జూన్ 6వ తేదీ మంగళవారం తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, జూన్9,శుక్రవారం తెలం గాణ సంక్షేమ సంబురాలు(ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులతో)జూన్ 10వతేదీ, శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం (పరిపాలన సంస్కరణలు, ఫలితాలు) , జూన్ 11వ తేదీ, ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవం, జున్ 12న, సోమవారం - తెలంగాణ రన్(తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ లో యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులతో ఉదయం తెలంగాణ రన్ కార్యక్రమం నిర్వహించాలి. ఈ రన్ కార్యక్రమం పోలీసు శాఖ నేతృత్వంలో జరుగుతుంది. క్రీడలు, యువజన సర్వీసులశాఖ భాగస్వామ్యాన్ని పంచుకోవాలి. ఈ సందర్భంగా ప్రత్యేకంగా బెలూన్స్ ఎగురవేయాలి), జూన్ 13 కార్యక్రమం, మంగళవారం తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం, జూన్ 14 నాడు వైద్య, ఆరోగ్య సేవల దినోత్సవం, జూన్ 19వ తేది నాడు హరిత హారం వంటి అన్ని కార్యక్రమాలు బల్దియా తో పాటి అన్ని విభాగాల సమన్వయంతో నిర్వహించాలని డిప్యూటీ స్పీకర్ ఈ సందర్భంగా ఆదేశించారు. డిప్యూటీ కమీషనర్ దశరద్ తో పాటు ఈ ఈ ఆశలత, టౌన్ ప్లానింగ్ అధికారి ముంతాజ్ బేగం లతో సహా బల్దియా అధికారులు పాల్గొన్నారు.

తుంటియ నూతన కార్యవర్గ ఎన్నిక

- అధ్యక్షుడుగా బియాని జ్ఞనేశ్వర్, సెక్రటరీ జనరల్‌గా అమృత్‌రెడ్డి
- వర్సిటీల సమస్యలు పరిష్కరించాలని ఉద్యమబాట..



నవతెలంగాణ-ఓయూ:

ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్ర సెమినార్ హల్‌లో సోమవారం తెలంగాణ యూనివర్సిటీస్ నాన్‌టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (తుంటియ) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా 2వ సారి ఓయూ ఎన్ జి ఓ ఎస్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ (ఓయూ), సెక్రటర్ జనరల్‌గా సామల అమృత్‌రెడ్డి (అగ్రికల్చర్ యూనివర్సిటీ) ,గౌరవ అధ్యక్షులు జి.మహేశ్వర్ గౌడ్ (అంబేద్కర్ యూనివర్సిటీ), ప్రధాన కార్యదర్శి తిరుపతి (కాకతీయ యూనివర్సిటీ)గా జనరల్ బాడీ మీటింగ్‌లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పలువురు యూనివర్సిటీ ప్రతినిధులు తాము,తమ యూనివర్సిటీ లు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించాలని నూతన కార్యవర్గాన్ని కోరారు. నూతన అధ్యక్షుడు బియ్యాని.జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ. యూనివర్సిటీ ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, పాత పింఛన్ ను పునరుద్ధరణ చేయాలని,జీఓ నెంబర్ 16, 17 లను యూనివర్సిటీ ఉద్యోగులకు వర్తించేలా చేయాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,పాలక మండలిలో బోధనేతర ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో 14 యూనివర్సిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.ఎస్.విజయ్ కుమార్, అక్బర్ బేగ్,శివ శంకర్, రవి, శంకర్, భూమయ్య, శంకరయ్య 89 మంది ఉద్యోగులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గాన్ని ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులు సూర్య చందర్,శ్రీకాంత్ ఆధ్వర్యంలో సత్కరించారు.

సంక్షేమ పథకాలు అందించడంలో అధికారులు నిస్వార్థంగా కృషి చేయాలి



నవతెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించడానికి అధికారులు నిస్వార్థంగా కృషి చేయాలని అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం గోల్నాక డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతున్న రాము చందుకి మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసిని అందజేశారు. నిరుపేదలకు ఆర్థిక భారం కాకుండా వైద్యానికి అయ్యే ఖర్చులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గలిబ్ విశాల్, వంజరి సంతోష్ నాయకులు పాల్గొన్నారు.

లక్ష జనాభా లేనోడు ముఖ్యమంత్రి అయ్యిండు

- ఉపకులాల వారు ఎందుకు ముఖ్యమంత్రి కావద్దు
- రాజ్యాధికారం అంతిమ లక్ష్యం కావాలి
- బహుజన సమాజ్‌వాదీ పార్టీ తెలంగాణ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



నవతెలంగాణ- అడిక్‌మెట్

లక్ష జనాభా లేనోడు ముఖ్యమంత్రి అయ్యిండు..ఉపకులాల వారు ఎందుకు ముఖ్యమంత్రి కాకూడదు రాజ్యాధికారమే మన అంతిమ లక్ష్యమని బహుజన సమాజ్ వాదీ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ ప్రతి ఒక్క దళితునికి దళిత బంధు ఇవ్వాలని 57 ఎస్సీ ఉపకులాల మహాధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో బీఎస్పీ తెలంగాణ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రముఖ జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న, 57 ఉపకులాల అధ్యక్షులు చింతల రామలింగం,ఎంపీ ఆర్ కృష్ణయ్య, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహరాజ్, టిఎంఆర్పీఎస్ అధ్యక్షులు ఇటుక రాజు, జొన్న కనకరాజు, దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు, హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఎస్పీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ. రాష్ట్ర పాలకులు మనకు తెలియకుండానే మన మెదళ్లను కేవలం సంక్షేమ పథకాలకు పరిమితం చేస్తున్నారని, ఓట్లేసేది మనం..వాళ్ళ జెండాలు మోసేది మనమే..కానీ మన పరిస్థితి దుర్భరంగా ఉంది అన్నారు. దొంగలు రాజులై సెక్రటేరియట్‌లో కూర్చుంటున్నారని అన్నారు. మన అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అని తెలిపారు. ఇంకా ఎన్నేళ్ళు ధర్నా చౌక్‌లో ధర్నాలు చేస్తారు.మీ డిమాండ్లు చాలా చిన్నవి. ఇవన్నీ ఒక్క సంతకంతో వస్తాయి.మనం పాలకులము అయితే ఆ దిశగా అడుగులు వేయాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 30% కమీషన్ తీసుకున్నారు. జీఓ 111 రద్దు చేసి ఐదు వేల కోట్ల రూపాయలు ఆదాయం వాళ్ళ సంపాదించుకున్నారు. కాంట్రాక్టులో 7 వేల కోట్ల రూపాయలు కమీషన్ తింటున్నారు.30 వేల ఏకరాల భూమిని మన నుండి గుంజుకొని పారిశ్రామికవేత్తలకు ఇచ్చింది ఈ ప్రభుత్వం.కొందరి తెలంగాణ నుండి విముక్తి చేసి పేద ప్రజల అమర వీరుల తెలంగాణ తెచ్చుకోవాలి అని పిలుపునిచ్చారు. తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు మాదిగ ఉప కులాలకే సరిగ్గా ఇవ్వడం లేదు 57 ఉపకులాలకు ఇస్తాడా అని ప్రశ్నించారు. కేసీఆర్ వేసిన దళిత బంధు ఉచ్చులో చిక్కుకున్నారు. మీరు.కొడంగల్‌లో పుట్టిన రేవంత్, హైదరాబాద్‌లో పుట్టిన కవిత నిజామాబాద్, నల్గొండలో పుట్టిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి భువనగిరిలో పోటీ చేసిన ఈ సంచార జీవులకు మీకు ఏం తేడా లేదు. మీరు అందరూ మమ్మల్ని ఓసిలో కలపండి అని డిమాండ్ చేయండి. మీ అసలు డిమాండ్లను పరిష్కారం అయితయి అని తెలిపారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ 10% అయినా వస్తది ఒక శాతం జనాభాకు 10% రిజర్వేషన్ ఇస్తున్నారు.లక్షల జనాభా ఉన్న మీకు 57 కులాలకు 5% రిజర్వేషన్ ఉన్నది ఇదెక్కడి న్యాయం అని ప్రశ్నించారు.వెలమలు ఎప్పుడన్నా ధర్నా చౌక్ లో ధర్నా చేశారా? అధికారం వాళ్ళ చేతిలో ఉంది.అధికారం మన చేతిలో ఉంటే మన సమస్యలు పరిష్కారం అయితాయి అన్నారు. తెలంగాణలో బాలసంతల గుడిసెల కంటే...వెలమల ఇల్లే తక్కువ ఉన్నాయన్నారు. ఓటు హక్కు లేకపోతే తమను ఏ రాజకీయ పార్టీ పట్టించుకోదని.ఓటును అమ్ముకోవద్దని సూచించారు. ఈ ధర్నాలో 57 ఉప కులాల నాయకులు పాల్గొన్నారు.

సంచార జాతుల అభివృద్ధికి జాతీయ కమిటీ

నవతెలంగాణ-బంజారా హిల్స్

సంచార జాతుల అభివృద్ధే లక్ష్యంగా జాతీయ కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేశామని తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఒ. నరేందర్ తెలిపారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సంచార జాతుల సంక్షేమం కోసం 2006లో బాలకృష్ణ రేనాకే డీఎన్టీ జాతీయ కమిషన్ వేశారని, దీని నివేదిక 2008లో అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిందన్నారు. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం కూడా 2015లో కమిషన్ వేయగా, 2018లో నివేదిక సమర్పించిందని, కాని ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం జరుగలేదన్నారు సంచార జాతులపై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందన్నారు.దేశ వ్యాప్తంగా ఉన్న



సంచారజాతులను ఐక్యం చేసేందుకు ఈ నెల 24 నుంచి 26 వరకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి సమ్మేళనాన్ని నిర్వహించామని, ఇందులో రూపొందించిన హైదరాబాద్ డిక్లరేషన్ ను బీజేపీ జాతీయ నాయకులు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు, తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్ కొప్పుల రాజు చేతుల మీదుగా ఆవిష్కరించామన్నారు. దీనిని ఆచారణలోకి తీసుకువచ్చేందుకు జాతీయ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో బాలకృష్ణ రేనాకే జాతీయ కన్వీనర్, తెలంగాణ నుంచి జాతీయ కోఆర్డినేటర్ తిపెరిశెట్టి శ్రీనివాస్, ఢిల్లీకి చెందిన రవీందర్ కుమార్, మధ్యప్రదేశ్కు రేణు చారి, మహారాష్ట్రకు చెందిన పల్లవి రేణుక సభ్యులుగా వ్యవహరిస్తారని, ఈ కమిటీ సంచార జాతుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సంచార జాతుల సంఘం ప్రధాన కార్యదర్శి అపిరిశెట్టి శ్రీనివాస్, స్పోక్స్ పర్సన్ వెన్నెల నాగరాజు, రాష్ట్ర యువజన అధ్యక్షులు బి. యువరాజ్ వంశరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం

- ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్

నవతెలంగాణ -సుల్తాన్ బజార్



ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం కొనసాగిస్తామని ప్రజా ఏక్తా పార్టీ జాతీయ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం గౌలిగూడలోని మహబూబ్ గంజ్ పాత మోటార్ పార్ట్స్ ప్రాంతంలో నెలకొన్న అధ్వాన్నమైన రోడ్లు, డ్రైనేజి నీరు రోడ్లపై పారడం, పారిశుధ్యం, మంచి నీటి కొరత వంటి సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ధర్మేంద్ర తివారీ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలి

- ఉస్మానియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్
- వంట గది ఆకస్మిక తనిఖీలు

నవతెలంగాణ - ధూల్ పేట్



ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ అన్నారు. సోమవారం ఆసుపత్రి లోని వంట గదిని అర్ఎంఓ - 1 డాక్టర్ శేషాద్రి, అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వండుతున్న వంటలను వాడుతున్న బియ్యము, పప్పులు వంట సామాగ్రిలను చేస్తున్న వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసుపత్రిలో వైద్యులకు, రోగులకు అందించే ఆహారంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. వంటగదిలోని పరిసరాలు, ఆహారం వండే విధానం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కిచెన్, దోబిఘాట్లో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలతో పనులు కొనసాగించాలని తెలిపారు.

విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-కాప్రా



కర్మాంఘాట్ లో మెగా ఫంక్షన్ హాల్ గార్డెన్ లో జరిగిన 6వ జాతీయ స్థాయి కరాటే పోటీలలో కుషాయిగూడ, చర్లపల్లి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఇందులో ఐదు బంగారు పతకాలు, రెండు వెండి పతకాలు, ఐదు కాంస్య పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బుడిగే రవి కుమార్ గౌడ్ తెలిపారు. ఇందులో ఐదుగురు విద్యార్థులు శ్రీశాంత్ గౌడ్, ఈశ్వర్, నిహాల్, శౌర్య, వేదాంష్ బంగారు పతకాలు సాధించారు, అలాగే ఇద్దరు విద్యార్థులు సాయి ప్రతిక్ శర్మ, సర్వేశ్వర్ వెండి పతకాలు సాధించారు. అలాగే ఐదుగురు విద్యార్థులు మనితేజ, సాత్విక్, లోహిత్ కష్ణ, హర్షిని, నిశాంత్ కాంస్య పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బుడిగే రవి కుమార్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ మాస్టర్ ను శాలువతో సన్మానించి మెమొంటో అందజేశారు. అలాగే సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ వారు విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు.

తిరుమల నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మల్లేష్ గౌడ్ ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా



కాప్రా సర్కిల్ హెచ్‌బీ కాలని తిరుమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మల్లేష్ గౌడ్ ప్యానెల్ విజయం సాధించింది. ఈ మేరకు పూర్తిగా తొమ్మిది మంది ప్యానెల్ సభ్యులు గెలిచినట్టు ఎన్నికల అధికారి అడ్వకేట్ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ ప్రజలకు ప్రతీ ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షుడిగా పి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అమరేంద్రబాబు, కోశాధికారి దాస్, సంయుక్త కార్యదర్శి రఫిక్, సి. హెచ్. రాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా మురళి కృష్ణ, శశికళ గెలుపొందారు.

కుత్బుల్లాపూర్‌లో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువవుతుంది

- చింతల్ డివిజన్ లో కుత్బుల్లాపూర్ గోస- శ్రీశైలం అన్న భరోసా
- భగత్‌సింగ్‌నగర్, దోబీ ఘాట్ లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాదయాత్ర

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గడచిన తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కంటే అవినీతే ఎక్కువ జరిగిందని ప్రజలు పూర్తిస్థాయిలో విశ్వసిస్తున్నారని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూనా శ్రీశైలం గౌడ్ అన్నారు." కుత్బుల్లాపూర్ గోస - శ్రీశైలం అన్న భరోసా" కార్యక్రమంలో భాగంగా చింతల్ డివిజన్ పరిధిలోని భగత్‌సింగ్‌నగర్, దోబీ ఘాట్‌లో సోమవారం డివిజన్ బీజేపీ శ్రేణులతో కలిసి పాదయాత్ర చేశారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భగత్‌సింగ్‌నగర్‌లో గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డును పరిశీలించారు. ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, డ్రయినేజీ తదితర సమస్యలను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ధోబీ ఘాట్‌లో నెలకొన్న భూసమస్యను పరిష్కరించాలని రజక సంఘం నాయకులు కోరారు. బస్తీలలో బీజేపీ జెండాను ముందుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద్ తొమ్మిదేండ్లుగా నియోజకవర్గానికి చేసిందేమి లేదని ఫోటోలకు ఫోజులు ఇచ్చి పబ్బం గాడుకుంటున్నారని ఆరోపించారు. భగత్‌సింగ్‌నగర్‌లో మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ ఎందుకు ప్రజలకు అందుబాటులోకి రాలేదని ఆయన ప్రశ్నించారు. అన్ని సమస్యలకు పరిష్కారం కావాలంటే బీజేపి ప్రభుత్వం రావాల్సిందేనని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు అన్నారు. కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ , అసెంబ్లీ కన్వీనర్ బుచ్చిరెడ్డి, జాయింట్ కన్వీనర్ రాము గౌడ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానందం, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గరిగె శేఖర్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు మల్లం శ్రీనివాస్ గౌడ్, డివిజన్ ఇంచార్జులు మోతె శ్రీనివాస్, బిల్లా వెంకటేష్, కృష్ణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



బీఎల్ఆర్ క్రికెట్ లీగ్ ప్రారంభం

నవతెలంగాణ-కాప్రా

బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ట్రస్ట్ ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో కాప్రా ఏఎస్‌రావు నగర్ డివిజన్ పరిధిలోని క్రీడాకారులకు ఈసీఐఎల్ క్రికెట్ గ్రౌండ్ లో క్రికెట్ లీగ్ నిర్వహిస్తున్నారు. ఈ లీగ్‌ను బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి క్రీడా కార్యక్రమాలు చేపడుతున్న బండారి లక్ష్మారెడ్డిని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, బైరి రామచందర్ గౌడ్, కార్పొరేటర్లు శిరీష సోమ శేఖర్ న్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ దన్ పాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ బద్రుద్దున్, కాప్రా కంటెస్టెంట్ కార్పొరేటర్ గూడ ఇంద్రయ్య, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, బైరి భాస్కర్ గౌడ్,రవీందర్ రావు, రహీం, శ్రీకాంత్ గౌడ్, ఇందిరా గౌడ్,సుజాత, సికిందర్, మచ్చ పాండు గౌడ్, చిన్నా రావు, శ్రీను, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మార్ట్ పోర్ట్‌లో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-కంటోన్మెంట్



మాజీ బోర్డు మాజీ సభ్యులు అనిత ప్రభాకర్ల ఆధ్వర్యంలో మూడో వార్డు మడ్ పోర్టులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం అటహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జి, కంటోన్మెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మెన్ మన్నే క్రిశాంక్, గజ్జల నగేష్, సీనియర్ నాయకులు శ్రీ గణేష్ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, వాటిని అన్నిటిని అందరు గుర్తుంచుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మళ్ళీ కేసిఆర్ కు పట్ట కట్టాలని చెప్పారు. కేంద్రంలో బీజేపీ ప్రజా సమస్యలు పట్టించుకోవటం లేదని విమర్శించారు కార్యక్రమంలో ఉద్యమకారులు రావుల సతీష్, నాగేష్, రాజు, మాజీ సభ్యులు శ్యాం కుమార్, మూడో వార్డుకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నత్య గురువు శిరీషకు స్వర్ణ కంకణ సత్కారం

నవతెలంగాణ-కల్చరల్



గత రెండు దశాబ్దాల కాలంలో వందల మంది శిష్యులకు నాట్యం లో ఉత్తమ శిక్షణ ఇచ్చిన టి. వీ. శిరీష ను శ్రీత్యాగరాయ గాన సభ ప్రధాన వేదిక పై జీ. వీ.ఆర్ కల్చరల్ ఫౌండేషన్ నిర్వహణ లో ఘన సత్కార సభ జరిగింది. శిరీష శిష్య బందం తొలుత కూచిపూడి శైలిలో నాట్య అంశాలు మనోహరంగా నర్తించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమం లో కళా పోషకుడు చిల్ల రాజశేఖర రెడ్డి అధ్యక్షతన శిరీష శిష్య బృందం స్వర్ణ కంకణం బహుకరించి గురు పూజ చేశారు.ముఖ్య అతిథిగా ప్రముఖ నాట్య కళాకారిణి ప్రసన్న లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ శిష్యులకు ఉత్తమ గురువు దొరకటం గురువుకు శ్రద్ధ కల శిష్యుడు దొరకటం సుకృతం అన్నారు. శిరీష నాట్య గురువే కాక, కవయిత్రి గా నవ తెలంగాణ తదితర పత్రికలలో వివిధ అంశాల పై కవితలు రాసారని వివరించారు. నాట్య గురువు రేణుకా ప్రభాకర్, న్యూస్ ప్రెజెంటర్ మాధురి దీక్ష, సంస్థ సారథి జీ. వెంకట రెడ్డి లు శిరీష కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు.

ఒరిజినల్ బ్రాండెడ్ లగేజ్ బ్యాగులు మాత్రమే...

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



విదేశీ పర్యటనలకు వెళ్లే ప్రజల కోసం నాణ్యమైన లగేజ్ వస్తువులను అందజేస్తున్నట్లు రాయల్ లగేజ్ వరల్డ్ ప్రతినిధి అజిత్ తెలిపారు. సోమవారం సాయంత్రం నాంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విదేశాలకు వెళ్లేవారికి నాణ్యమైన లగేజీ బ్యాగులను సరసమైన ధరలకే ఇస్తున్నట్టు చెప్పారు. అలాగే 365 రోజులు రీప్లేస్, డ్యామేజ్ అవుతే పీస్ రీప్లేస్మెంట్ ఉంటుందన్నారు.

కాప్రా డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

నవతెలంగాణ-కాప్రా



కాప్రా డివిజన్‌లో వివిధ కాలనీల్లో రూ. 316.10 లక్షలతో పలు అభివద్ధి పనులకు స్థానిక కార్పొరేటర్, అధికారులతో కలిసి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణ రాజు శంకుస్థాపన చేశారు. సాయి పూరి కాలనీ, పద్మారావు నగర్ ,ఎల్లారెడ్డి గూడా, శంకు కాలనీలలో రూ. 198 లక్షల వ్యయంతో సీసీ అంత ర్గత రోడ్లు పనులు, సాయిబాబా నగర్ కాలనీలో అంతర్గత రోడ్లు రూ.60 . 50 లక్షల వ్యయంతో , 15 . 30 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణం, నేతాజీ నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు , 16.70 లక్షల వ్యయంతో అశోక్ మణిపురి కాలనీలో సీసీ రోడ్లు, 13.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, మాణిక్ సాయి ఎన్ని కిలోమీటర్లు లో 12. 10 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం ఏర్పాటు, మొత్తం మూడు కోట్ల 16 లక్షల 10 వేల వ్యయంతో అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మాజీ కార్పొరేటర్ పాజ్జురి పావ ని మణిపాల్ రెడ్డి, , కాప్రా డీసీ శంకర్ , కుషాయిగూడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్లు , భద్రయ్య,, ఈఈ హరిలాల్ , ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు .



హస్తినాపురంలో వార్డు ఆఫీస్‌ను కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేయవద్దు అని కాంగ్రెస్ ఎల్‌బీ నగర్ ఇన్‌చార్జి మల్ రెడ్డి రాం రెడ్డి సోమవారం జీహెచ్‌ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. హస్తినాపురంలో వార్డ్ ఆఫీస్ ను మరో చోట ఏర్పాటు చేయాలనీ కమీషనర్‌ను కోరారు.

నవతెలంగాణ -ఎల్‌బీనగర్

జూన్ 7 వరకు డీలర్ల నియామక దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-దుండిగల్

కుతుబుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని బాచుపల్లి మండలం, గండి మైసమ్మ దుండిగల్ మండలంలో 4 చౌక ధరల దుకాణాల కొరకు నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అర్హతలు కలిగిన వారు దరఖాస్తులు నిర్ణయించిన గడువులోగా చేసుకోగలరని ఆర్‌డీఓ మల్లయ్య విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ చౌక ధరల డీలర్ల నియామకం కు దరఖాస్తులు చేసుకు నేవారు నిబంధనలు పాటించవలనని బాచుపల్లి మండలంలోని 1) నిజాంపేట్ ఎస్‌ఈబిసి ఏ(డబ్ల్యూ) రిజర్వేషన్ తో 2) నిజాంపేట్ విహెచ్(డబ్ల్యూ) అలాగే గండి మైసమ్మ దుండిగల్ మండలంలో ఎస్‌ఈబిసి -సి రిజర్వేషన్ 4) గండి మైసమ్మ దుండిగల్ బౌరంపేట్ ఎస్సీ రిజర్వేషన్లతో అర్హతలు ... నిరుద్యోగులు లేదా మహిళా స్వచ్ఛంద వినియోగ గ్రామీణ మహిళా సభ్యుల ను కలిగి ఉన్న స్వయం సహాయక బృందాలు లేదా మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే పట్టణ (ఎస్ హెచ్ జి) డీలర్ల నియమానికి అర్హులు. ఏ వర్గానికి ఎలివేషన్ కేటాయించబడినదో అర్జీ దారుడు ఆవర్గానికి చెందిన వాడై ఉండవలెను ఉండవలెను అన్నారు. స్వాతంత్ర సమర యోధుల కుటుంబాలకు చెందిన అర్జీదారులకు ఎంపిక లో ప్రాముఖ్యత ఇవ్వబడునన్నారు. మహిళలకు రిజర్వ్ చేయబడిన దుకాణములలో మాజీ సైనిక్ ఉద్యోగుల భార్యలకు ప్రాముఖ్యత ఇవ్వబడును. కనీస సాధారణ విద్యార్హత.. అర్జీదారు కనీసం 10 వ తరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణుడై ఉండవలెను. పదవ తరగతి ఉత్తీర్ణులైన లభించని ఎడల మాత్రమే ఏడవ తరగతి ఉత్తీర్ణుడై అర్జీ సమర్పిం చుకోవచ్చును.(గత చరిత్ర పరిశీలన) అర్జీ దారు నేర చరిత్ర కలిగి ఉండరాదు, వయోపరిమితి..18 సంవత్సరముల వయసు మొదలు 40 సంవత్సరముల వయస్సు వారు అర్హులు. నివాసం, ప్రాధాన్యత .. అర్జీదారుడు ఏ దుకాణం కొరకై దరఖాస్తు దరఖాస్తు చేసుకున్నాడో ప్రాంత నివాసికి ప్రాధాన్యత ఇవ్వబడును. అర్జీ దారుడు దివ్యాంగుడైనచో . అట్టి మండల నివాసుడై ఉండాలి ఎంపికైనచో అక్కడి గ్రామంలోని నివసించాలని ఆ గ్రామ ప్రాంతానికి ప్రాముఖ్యత ఇవ్వబడును. మహిళ లచే నడిపించబడుతున్న మహిళా గ్రూపుల (ఎస్ హెచ్ జి) కి సైతం ప్రాధాన్యత ఇవ్వబడును. ఎంపికైన లబ్ధిదారుడు ఐదు సంవత్సరాలు డీలర్‌గా చేస్తాను హామీ ఇవ్వాలి.. కేంద్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో పనిచేయుచున్న ఉద్యోగులు లేదా అధ్యాపకులు వారి బంధువులు నియమాలకు అనర్హులు. అర్జీ దారుడు దుకాణం నడిపే ఆర్థిక స్తోమత కలిగి ఉండవ లెను, అర్జీదారుడు ఎలాంటి తీవ్రమైన అంటూ వ్యాధులు కలిగి ఉండరాదు. పాత్య ప్రణాళిక వివరములు... జనరల్ నాలెడ్జ్ ప్రజా పంపిణీ వ్యవస్థ నియంత్రణ, కరెంట్ అఫైర్స్ జనరల్ అబిలిటీ, తూనికలు ,కొలతల సంబం ధించిన విషయం పరిజ్ఞానం వ్రాత పరీక్ష ఇంటర్వ్యూ ఎంపిక 80 మార్కులు పరీక్ష ఉంటుంది. అర్జీల కు గడువు మే31 వ తేదీ మొదలై జూన్ 7 వ తేదీ సాయంత్రం వరకు తుది గడువు తో దరఖాస్తులు చేసుకోవచ్చని ఆర్డీవో తెలిపారు.

యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకువెళ్లండి

- కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి



నవతెలంగాణ-నాచారం

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యూత్ డిక్లరేషన్ ప్రజ ల్లోకి తీసుకెళ్లి విస్తతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు మందముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం నాచారం డివిజన్ బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ గడిచిన తొమ్మిదేం డ్లుగా తెలంగాణ ప్రజలను వంచించి, అమరవీరుల కుటుంబాలను మోసం చేస్తూ తెలంగాణ సంపదను దోచుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సాధనలో ఆత్మ బలిదానాలు చేసుకున్న అమరవీరుల కుటుంబాలను అక్కున చేర్చుకుని వారి తల్లిదండ్రులు, భార్యకు నెలకు రూ.25 వేల చొప్పున అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేస్తామని యూత్ డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించిందని గుర్తు చేశారు. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు ఎటువంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. యువతీ యువకులకు ఎన్నో రకాల ప్రయోజనాలు చేకూరే యూత్ డిక్లరేషన్ ప్రతి ఒక్కరూ బూత్ స్థాయిలో ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటుంబ పాల నకు వ్యతిరేకంగా ప్రజలను మరింత చైతన్యపరిచి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఏం చేస్తుందని విషయాన్ని తెలియజేయ వలసిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాచారం డివిజన్ అధ్యక్షులు విఎస్ ప్రకాష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కష్టారెడ్డి, నాయకులు శేఖర్ గౌడ్, నూతన కంటి రాజు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల కాలనీల్లో ఉద్యమంలా ప్రగతి



- కార్పొరేటర్ మేక లలితాయాదవ్

నవతెలంగాణ-జవహర్‌నగర్

పేదల కాలనీల్లో ఉద్యమంలా ప్రగతి పనులు సాగుతున్నాయని, డ్రయినేజీ, సీసీ రోడ్లతో కాలనీల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని కార్పొరేటర్ మేక లలితా యాదవ్ అన్నారు. సోమవారం కార్పొరే షన్‌లోని 17, 18 డివిజన్లను కలుపుతూ వెళ్ళే ప్రధాన రహదారిలో రూ. 8లక్షల మున్సిపల్ సాధారణ నిధుల తో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేక లలితాయాదవ్ మాట్లాడుతూ అభివద్ధి అంటే తెలియని బస్తీలు... బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే ప్రగతి పనులతో కాలనీలు అద్భుతంగా మారుతున్నాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుబ్రమణ్యం, కాలనీవాసులు వినోద్, లింగోజి, పరమేష్, కుమార్, లక్ష్మణ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలు నిజం చేస్తే... కార్పొరేటర్ పదవికి రాజీనామా

- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-జవహర్‌నగర్

ప్రభుత్వ భూమిలోకి కార్పొరేటర్ వెళ్ళి హంగామా సష్టించడం దుర్మార్గమైన చర్య అని, తోటి కార్పొరేటర్ భర్త భూకబ్జా చేశాడని అసత్యపు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని, ఆరోపణలు నిజం చేస్తే తన భార్య కార్పొరేటర్ పదవికి రాజీనామా చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం కార్పొరేషన్‌లోని 3వ డివిజన్‌లో తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన కార్పొరేటర్ జమాల్పూర్ నవీన్ చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడడం విడ్డురంగా ఉందన్నారు. సర్వే నెం. 225, 226లోని ప్రభుత్వ భూమి గురించి నోటికొచ్చినట్టు మాట్లాడినంత మాత్రన అవాస్తవాలు వాస్తవాలు కావని, తనకు ఆ భూమికి ఎలాంటి సంబంధం లేదని వాఖ్యనించారు. కొంత మంది ప్లాట్ల బాధితులతో మీడియా ముందు హంగామా చేసినంత మాత్రాన భయపడేది లేదని, ఆరోపణలు నిరూపించకుంటే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు.

కుంట్లూరులో లభ్యమైన మృతదేహంపై అనుమానాలు

నవతెలంగాణ-హయత్‌నగర్

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుంట్లూర్ లో రాజేష్ అనే యువకుడి మృతదేహం లభ్యమైన ఘటన సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ హత్య కేసు లో వివాహేతర సంబంధమే కారణం అని పోలీసులు అనుమానిస్తున్నట్టు తెలిసింది. గత రెండు రోజుల క్రితం ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో టీచర్ ఆత్మహత్య చేసుకుంది. అదే రోజు మర్డర్ జరిగి ఉండోచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టీచర్ భర్త నీ పోలీసలు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం.

స్మై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 229వ అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-సిటీబ్యూరో



హైదరాబాద్ నగరంలో రోజు రోజుకు నిరాశ్రయులు ఎక్కువ అవుతున్నారు, ఆహారానికి ఇబ్బంది పడుతూ దాహాన్ని కూడా తీర్చుకోలేక ఎండ తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. దాంతో నగరంలో వాహనంలో సంచరిస్తూ ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులకు 229వ అన్నదాన కార్యక్రమము స్మై ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని, సభ్యులు దీపిక, కుషికొమల్, మనీష, అఖిల్, సాయితేజ, సాయిరాం, పూర్ణానందం తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్

నవతెలంగాణ-మేడ్చల్ కలెక్టరేట్

రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించాలని దమ్మాయిగూడా మున్సిపల్ చైర్ పర్సన్ వసూపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపల్ సమావేశ మందిరం లో చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షత రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జూన్ 2 నుంచి 22వ తేదీ వరకు ఘనంగా జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ స్వామి, కౌన్సిలర్లు వరగంటి వెంకటేష్, గోగుల సరిత, గురువెల్లి వెంకటరమణ,పాండాల అనురాధ, వసుపతి రమేష్ గౌడ్ ,మాదిరెడ్డి నరసింహ రెడ్డి,రామారం శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నాచారంలో 115 నూతన సిమెంట్ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్

నవతెలంగాణ-నాచారం

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సమావేశం మేయర్ గద్వాల విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నాచారం డివిజన్ పరిధిలోని మోడల్ స్మశాన వాటిక,ముస్లిం గ్రేవ్ యార్డ్ లలో 115 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కార్పొరేటర్ సభ దష్టికి తీసుకువచ్చారు. జీహెచ్‌ఎంసీ పరిధిలోని వీధి దీపాల నిర్వహణ జీహెచ్‌ఎంసీ విద్యుత్తు విభాగం అధికారులతో ప్రత్యేకంగా జరిగింది. వీధి దీపాలు మరమ్మతులు, నూతన లైట్ల ఏర్పాటుపై ఎలక్ట్రిసిటీ విభాగం సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఫిర్యాదులు చేసిన వెంటనే విద్యుత్ దీపాల మరమ్మ తులు చేసి ప్రజల అంతరాయం కలగకుండా చూడాలని కార్పొరేటర్లు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో నూతన ప్రతిపాదనలను మేయర్, కమిషనర్ దష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ పంకజ, సర్కిల్స్ ఎలక్ట్రిసిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆలయంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కంటోన్మెంట్

మారేడిపల్లిలోని సాయిబాబా ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కార్పొరేటర్ దీపిక ప్రారంభించారు. అంతేకాకుండా ఆలయ నిర్మాణం కోసం తనకు పరిచయస్తులైన దాతలను కలిసి సిమెంటు, ఇనుము ఇతర ముడి సర్కులను విరాళంగా ఇప్పించారు. కాగా ఆలయంలో జరుగుతున్న విస్తీర్ణ పనులలో సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ ప్రతినిధులు ఇంకా స్థానికులు పాల్గొన్నారు.